నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 19 జనవరి 2025 | పేజీలు 8




గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ టూర్‌లో భాగంగా శనివారం సిమ్లాలో కమిటీ ఛైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, యూకో బ్యాంక్, నేషనల్ బిల్డింగ్స్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్, హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన జిల్లా మన బాధ్యత

**ప్రతి నెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్'ను నిర్వహించాలి**

**తూర్పునాయుడు పాలెంలో 'స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ' చేసిన మంత్రి స్వామి, మారిటైం ఛైర్మన్ దామచర్ల సత్య**

**ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళి**



టంగుటూరు, మేజర్‌న్యూస్ : పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం మండలంలోని తూర్పునాయుడు పాలెంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి, ఏపీ మ్యారిటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణతో కలిసి పాల్గొని స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్' నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'

మిగతా 3లో



## 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు

**సాక్షి మీడియా ముసుగులో పదేపదే విషప్రచారం**

**విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్**

పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రజలు ఎన్నికలలో 11 సీట్లకే పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదని, సాక్షి మీడియా ముసుగులో ప్రభుత్వంపై పదేపదే విషప్రచారం చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని జాగర్లమూడివారిపాలెంలో ఆయన మాట్లాడారు. మొన్నటి వరకూ వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తున్నామని చేసిన విషప్రచారం చేస్తే బెడిసికొట్టిందన్నారు. ఇప్పుడు 9 గంటల ఉచిత విద్యుత్ ఎత్తివేస్తున్నామని మరో అసత్య ప్రచారానికి వైసిపి రోత పత్రిక ద్వారా తెర లేపారని ధ్వజమెత్తారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంలో ఎలాంటి మార్పులు లేవు. ఉచిత విద్యుత్ విషయంలో సాక్షి ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్య వార్తలను ప్రచురించి, ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జగన్ విధ్వంస పాలనకు, చంద్రబాబు సంక్షేమ పాలనకు మధ్య ఎంతో తేడా ఉందని అన్నారు. టిడిపి నాయకులు కె.వి.సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు, నాయకులు జాగర్లమూడి మోహన్‌రావు, ధూళిపాళ వీరనారాయణ, జరుగుల ఆంజనేయులు, అల్లంనేని బ్రహ్మానంద స్వామి, గుర్రం ఆదిశేకర్, బొరెడ్డి ఓబుల్ రెడ్డి, నార్ని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్

**ఒంగోలులో ఘనంగా 29వ వర్ధంతి వేడుకలు**

**నగరంలోని విగ్రహాలకు పూలదండలతో ఘన నివాళి**

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన, భారీ అన్నదానం**

**టిడిపి కార్యాలయంలో వర్ధంతి సభలో ఎమ్మెల్యే జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్, ఆయన ఆశయాలు కొనసాగించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు ఒంగోలు నగరంలో ఘనంగా నిర్వహించారు. నగర టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, భారీ అన్నదాన్ని ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 108 మంది రక్తదానం చేశారు. తదుపరి ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 12 వేల మందికి పైగా అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో దామచర్ల మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ

మిగతా 3లో


8 లో...

**పేదల గుండెల్లో దేవుడు ఎన్టీఆర్: ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ**


8 లో...

**తెలుగు నేలపై చెరగని సంతకం ఎన్టీఆర్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**




కందులూరులో స్వర్గీయ ఎన్.టి.రామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణలో మంత్రి డాక్టర్ స్వామి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: విశ్వవిఖ్యాత నటసార్వభౌ ముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం చెరుకుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ కే మూర్తి, దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, అందే సాంబశివ రావు, పెద్దపల్లి లీలా కృష్ణ, నాగుల రామకృష్ణ, బొలగాని సుబ్బారావు, గాదే సాంబశివరావు, విన్నకోటి రామారావు, ఆకురాతి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆరాధ్యదైవం 'ఎన్టీఆర్'



అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా సింగరకొండ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతికై ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.

## స్వచ్ఛత దివస్ కార్యక్రమాలను క్రమం తప్పక పాటించాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛత దివస్ కార్యక్రమాలను క్రమం తప్పక పాటించాలని జెడ్పీ సీఈవో నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి బాలమ్మ అన్నారు. మండలం లోని శింగరకొండపాలెం వద్ద జరిగిన స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో బి. సింగయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో తొలుత గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సచివాలయం ఎదుట మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ గాయత్రి లక్ష్మి ఏపీఎం కోటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బీసీ విభాగం ఉపా ధ్యక్షులు దివి రాంబాబు ను అఖిల భారత పద్మశాలీయ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా శనివారం అధ్య క్షులు కంద గడ్ల స్వామి నియమిం చారు. ఈ సందర్భ ంగా దివి రాంబాబు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు అధ్యక్షులు స్వామి కి, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు కి నాకు పదవి రావటానికి సహకరించిన నా శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దివి రాంబాబుకు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, ఎం ఆర్ కే మూర్తి, కందుల వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌కు ప్రభుత్వం కృషి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన వేమూరులో స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ర్యాలీలో పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గురించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకునే విధంగా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పి పద్మజ,ఎంపీడీవో శివన్నారా యణ,తహసిల్దారు సుశీల,ఇ ఓ పి ఆర్ డి శేఖర్, ఏపీఎం




శోభన్ బాబు,ఇంచార్జ్ కార్యదర్శి నవకుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయ్ బాబు,డ్వాక్రా మహిళలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన మహనీయుడు ఎన్టీఆర్

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీరామారావు అని వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన వేమూ రు లో శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కూడు గూడు గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలు కు అనుగుణంగానేడు చంద్రబాబు నాయుడు పేద ప్రజల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ



విజయబాబు,పార్టీ నాయకులు అనిసెట్టి కిషోర్,మన్నే పసి, దొప్పలపూడి సుధాకర్, గొట్టిపాటి నరహరి ప్రసాద్, తదితరులు ఉన్నారు, అదేవిధంగా మండల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

# జడ్పిటిసి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు మరియు సమైక్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆ పదవికే వన్నె తెచ్చేలా ప్రజా సంక్షేమానికి ఆయన తీసుకున్న సంచలన నిర్ణయాలు రెండు రాష్ట్రాలా ప్రజలమనసులో సిరస్థాయిగా నిలిచిపో యాయని టిడిపి నాయకులు మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బ య్య తెలియజేశారు. ప్రజానేతనందమూరి తారక రామా రావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం నర్రా సుబ్బయ్య స్వగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమారంగంలో నైనా, రాజకీయ రంగంలోనైనా తనదైన ముద్ర వేశారని అది ఆయన ఎదగ డంలో కాదు ప్రజల్ని తెలుగు ప్రజల్ని ఎదిగేలా చేయడంలో తెలంగాణలో ఈరోజు బీసీ వర్గాలు అధికారంలో భాగం



అందుకుంటు నా యంటే అది ఎన్టీఆర్ తెచ్చిన సంస్కరణలే కారణమని సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించి ఎన్టీఆర్ జోహార్ అంటూ కేకును కత్తిరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయ కులు నాయుడు గోపి, పీతా సాయిబాబా, ఖాదర్ బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, కేసనా బాబురావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర వర్ధంతికి మెగా రక్తదాన శిబిరం

రేపల్లే, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి ఈనెల 24వ తేదీన పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా పట్టణంలో పరిటాల రవీంద్ర జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పా టు చేస్తున్నట్లు చెప్పారు. రక్తదానం చేస్తూ ప్రజలు ప్రాణాలు కాపాడుతున్న పరిటాల యువ సైనికుల సేవలను



కొనియాడారు. ఈనెల 24న జరిగే రక్తదాన శిబిరంలో పరి టాల యవసేన కార్యకర్తలు, టిడిపి నాయకులు కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరా రు. కార్యక్రమంలో పరిటాల యువసేన అధ్యక్షులు దండ మూడి ధరణి కుమార్, వేమూరి అజయ్ పాల్గొన్నారు.

# చినమట్లపూడిలో రూ.1.16 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం

నగరం, మేజర్‌న్యూస్ : గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన రహదారులు తిరిగి కూటమి ప్రభుత్వ పాలనలోనే పూర్తిచేసికునేందుకు నోచుకుంటు న్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చినమట్లపూడి శివారు మృత్యుంజయపాలెంలో 950 మీటర్ల మేర రూ.1.16 కోట్ల రూపాయిలతో నిర్మాణం చేయనున్న సీసీ రోడ్లకు ఆయన శంఖుస్థాపన చేసి మాట్లాడుతూ ఎబజిబి గ్రాంటు క్రింద నిర్మాణం చేపట్టిన రహదారులు మారుమూల గ్రామాలు కూడా సుందరంగా మారుతున్నాయన్నారు. అనంతరం చినమట్లపూడిలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విచారపు



వీరయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కరీము ల్లా, మునాఫ్, ఆళ్ళ పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు: కనగాల



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మ ండలం దోనేపూడిలో శనివారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు 29వ వర్ధంతి కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహా నికి టీడీపీ రాష్ట్ర తెలుగు యువత అధి కార ప్రతినిధి కనగాల మధుసూదన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని మండల టీడీపీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ అన్నారు. శనివారం కొల్లూరు పంచాయ తీ కార్యాలయం వద్ద స్వచ్ఛత దివస్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అధికారు లు ప్రజలకు అవగాహన కల్పించారు. మురళి కృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలి.

## మంత్రిపాలెంలో స్వర్గీయ ఎన్టీరామారావు వర్ధంతి



నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని శనివారం మంత్రిపాలెంలో స్వర్గీయ ఎన్టీరామారావు 29వ వర్ధంతిని పురస్కరి ంచుకుని ఆయన విగ్రహానికి పూలమాల లువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పీటీసీ సభ్యు డు మేకా వెంకటశివరామకృష్ణ, టీడీపీ నాయకులు కాట్రగడ్డ సాంబశివరావు, నగేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి



నగరం, మేజర్‌న్యూస్ : పరిసరాల పరిశు భ్రతే లక్ష్యంగా స్వచ్ఛ ఆంధ్రలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సిరిపూడి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎస్ఎం రహంతుల్లా అన్నారు. శనివారం మండల పరిధిలోని సిరిపూడిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలో పరి సరాలు శుభ్రంగా ఉంచాలంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్

మొదటి పేజీ తరువాయి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, నాయకులు కంది రవిశంకర్, మేయర్ సుజాత, మంత్రి శ్రీనివాసరావు, యక్కల తులసీరావు, వైవీ సుబ్బారావు, బీజేపీ నాయకులు ఈదర మోహన్, టీవీ శ్రీరాంమూర్తి, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.















## ఎన్టీఆర్‌కి మంత్రి స్వామి ఘన నివాళి

మర్రిపూడి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో మర్రిపూడి మండల కేంద్రంలో నందమూరి తారక రామారావుకి 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వీరనారాయణ మాజీ జడ్పిటిసి నరసింహారావు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మంత్రి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## పేదల దేవుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే బీఎన్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన నాగులప్పలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర సృష్టించటం ఒక ఎన్టీఆర్ కే. సాధ్యమని పేదోళ్లదేవుడిగా మిగిలిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మారేళ్ల వెంకట శేషయ్య, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, తెలుగుదేశం నాయకులు గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి, వరప్రసాద్, సర్పంచులు బాలకోటి పోలినేని వెంకటేశ్వర్లుతో పాటు షేక్ ఖాజావలి సెల్వం గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలకు ఆర్థిక సహాయం



మద్దిపాడు, మేజర్ న్యూస్: ప్రతి కార్యకర్తకి కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు అన్నారు. శనివారం నాడు పెద్దకొత్తపల్లి గ్రామం అరుంధతి నగర్ చెందిన పూనూరు రామయ్య గత నెల రోడ్డు ప్రమాదంలో గాయపడటం జరిగింది. అదే క్రమంలో అదే గ్రామానికి చెందిన జెన్నెపోగు పౌలు (పవన్) గత డిసెంబర్ నెలలో సీతారాంపురం కోష్టాలు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా వీరి ఇరువురికి పెద కొత్తపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ తరఫున ఒక్కొక్కరికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు నల్లూరిరామచంద్రయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీనాయకులు నల్లూరి సంజీవరావు, నర్రా సురేష్, నల్లూరి అనూష, మండవ గోపి చంద్,పోతినేని రామయ్య, మలసాని నరేన్ తదితరులు పాల్గొన్నారు.






# పరిశుభ్రమైన జిల్లా మన బాధ్యత

మొదటిపేజీ తరువాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే 12 నెలల పాటు నెలకొక థీమ్‌తో 12 మాసాలకు 12 థీమ్‌లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలు, గ్రామాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. తొలుత తూర్పునాయుడు పాలెంలో గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కీ.శే ఎన్టీఆర్, మాజీ మంత్రి కీ.శే దామచర్ల ఆంజనేయులు, డా. బి.ఆర్.అంబేడ్కర్‌ల విగ్రహాలకు మంత్రి స్వామి, ఏపి మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు.



ఈ కార్యక్రమంలో తూర్పునాయుడుపాలెం గ్రామ సర్పంచ్ రవికుమార్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపి నియోజకవర్గ ప్రజలకి - దామచర్ల కుటుంబానికి ఎల్లవేళల రుణపడి ఉంటా

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో నన్ను మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిపించి నన్ను మంత్రిగా చేసిన నియోజకవర్గ ప్రజానీకానికి, దామచర్ల కుటుంబానికి నేను ఎల్లవేళలా రుణపడి ఉంటాను అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు, శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపూడి బస్టాండ్ సెంటర్ లో ఎన్టీఆర్,దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, ఈ సమావేశానికి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి ప్రసంగిస్తూ ఆనాడు పెద్దాయన స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు మంత్రిని చేసిన కొండేపి నియోజకవర్గ ప్రజానీకానికి, నన్ను మూడుసార్లు గెలిపించి మంత్రిని చేసిన మీ అందరికీ నేను రుణపడి ఉంటాను అని సభాముఖంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు



దాసరి వెంకటేశ్వర్లు,నీటి సంఘం అధ్యక్షులు సారెడ్డి నరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ కన్వీనర్ ఎర్రం రెడ్డి వెంకటరెడ్డి,టిడిపి గ్రామ అధ్యక్షులు సార్ రెడ్డి ఓబుల్ రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ సాయి చందు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చిలకల కొండారెడ్డి, లెక్కల భాస్కర్, పాలడుగు రమేష్, మాకినేని శ్రీను,గుండపునేని శ్రీను, సారెడ్డి యోగిరెడ్డి, సారెడ్డి పుల్లారెడ్డి,చేరెడ్డి నర్సారెడ్డి, చేరెడ్డి సుబ్బారెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,బీసీ నాయకులు కొనిదెన మోహన్ రావు,బాల నరసింహం, ఎస్సీ నాయకులు గురిజాల రాజేష్, బోదాల ప్రభుదాస్, మద్దూరి దాసు మండలంలోని పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా ఎన్టీ రామారావు 29 వర్ధంతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వర్ధంతిని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మేకల వల్ల రాజ్ యాదవ్ సాగర్ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్యల ఆధ్వర్యంలో కార్యకర్తలతో ఈ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ఒంటరి పోరాటంతో విజయం సాధించి తెలుగు ప్రజలు మరువలేని విధంగా ప్రజలకు సేవలందించి న ఏకైక తెలుగు ప్రజల కోసం ప్రగతి సాధనకు కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ ఒక్కరేనని ఈ సందర్భంగా వలరాజు యాదవ్ చలమయ్యలు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా పార్టీ నేతలు ఘనమైన నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి డాక్టర్.పసుపులేటి పాపారావు, జిల్లా కార్యదర్శి కేసన శేషమ్మ, సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, వేమూరి సుబ్బారావు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ముప్వా శివ, ఎస్టి సెల్ మీడియా కోఆర్డినేటర్ పి.మురళి కృష్ణ, గోపీ, ఎన్.నాగరాజు, వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనే కూటమి లక్ష్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి భావితరాలకు తెలుగు ఖ్యాతిని, కీర్తిని అందించి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ప్రతి పేదవానికి కూడు గుడ్డ, నీడ ఉండాలనే ఆశయంతో పార్టీని స్థాపించి మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అభివృద్ధి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేత లోకేష్ పనిచేస్తున్నారని చెప్పారు. స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు సాధించడమే ప్రభుత్వ ఆశయమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని భావించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహోన్నత వ్యక్తి అని కొనియాడారు ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను తచ్చిద్ది భావితరాలకు మంచి చేసే పనిలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని కోరారు కార్యక్రమంలో కృష్ణ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్), మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్,తాతా ఏడుకొండలు, కొలసాని రాము, టిడిపి నాయకులు వెనిగళ్ళ సుబ్రమణ్యం, జీవి నాగేశ్వరరావు, పట్టాభి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడమే కూటమి ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం నుండి కూటమి సర్కార్ రూ. 11,425 వేలకోట్ల రూపాయలకు నిధులు సేకరించడం ఆహ్వానించగదగిన శుభపరిణామం అన్నారు. నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించేందుకు ఆర్థిక సహం చేసిన ప్రధాని మోదీకి మంత్రి అనగాని కృత్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం తిరిగి ప్రారంభమైందని చెప్పారు. నందమూరి తారక రామారావు ఆశయాలు నెరవేర్చేందుకు ఆనాడు తలపెట్టిన నదుల అనుసంధాన ప్రక్రియను కొనసాగించి రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. అనంతరం రూ. 60 లక్షల రూపాయల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, కొలసాని రాము, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రారంభించిన కలెక్టర్ వెంకటమురళి




బాపట్ల, మేజర్‌న్యూస్: పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శనివారం బాపట్ల పట్టణం రాజీవ్ గాంధీ కాలనీ 3వ వార్డ్ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. మన ఇంట్లో ఉండే చెత్తను మూడు రకాలుగా విడగొట్టాలన్నారు. తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను వాటిని విడి విడిగా చేయాలన్నారు. తడి చెత్త కుళ్ళిపోయి ఎరువుగా మారు తుందన్నారు. ఈ మూడు రకాల చెత్తను పంచాయతీలలో పంచాయతీరాజ్, పట్టణాల్లో మున్సిపాలిటీలు సేకరించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కలసి ప్రజలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుట పై ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీ మా, రెడ్ క్రాస్ నారాయణ భట్టు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్‌సాద్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీంలో బాపట్ల విద్యార్థి అబ్దుల్ సాద్ ఉనైస్ కు అవకాశం దక్కింది. అండర్ 14 ఆంధ్ర క్రికెట్ టీంలో ఎంపికైన అబ్దుల్ సాద్ ఉనాయిస్ ను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, బాపట్ల జిల్లా కీర్తిని మరింత ఇనుమడింప చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు. క్రీడా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# రాజకీయాల్లో మకుటం లేని మహారాజు ఎన్టీఆర్



చీరాల, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. కోట్లాది హృదయాల్లో కొలువైన నందమూరి తారక రామారావు నాకు నిత్యస్ఫూర్తి. తన నటన కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్‌దే. రూ.2లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నందమూరి తారక రామారావు నిలిచారు అని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగడదండ రవికుమార్, గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, గూడూరు శివరాం ప్రసాద్, చంద్రమౌళి, భద్రయ్య, ఎంఆర్ఎఫ్ రమేష్, చిరుపాటి సురేష్, మొహిద్దిన్, సుబ్బలక్ష్మి, మల్లేశ్వరి, చీరాల పట్టణ కౌన్సిలర్సు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మండల సమాఖ్య ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో లో ఉన్న సురేష్ మహల్ ఎదురు పాత మీ సేవ కేంద్రాన్ని వెలుగు మహిళా మార్ట్‌గా ప్రారంభోత్సవానికి చీరాల నియోజికవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. మరియు కౌన్సెలర్ అనిత రాజశేఖర్, కమిషనర్ అబ్దుల్ రసూల్, ఎంపీడీఓ శివ సుబ్రహ్మణ్యం, బాపట్ల క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ సుబ్బారావు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వెలుగు మహిళా మార్ట్‌ని బాగా అభివృద్ధి చేయాలి అని స్టేట్‌లోనే మొదటి స్థానంలో ఉండాలి అని మంచి నిత్యమైన సరుకులు ఉండేలా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి చీరాల మండల ఏపీఎం కే.మధుసూదన రావు, వేటపాలెం ఏపీఎం కే.అంజిబాబు, సీసీ శ్రీను, సీసీ వేణు, సీసీ బుజ్జి, సీసీ కవిత, వి.ఓ.ఏలు, విఓ అధ్యక్షులు, తదుపరి కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



దొనకొండ, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా నందమూరి తారక రామారావు అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్ సాగర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు దొనకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘననివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగు నేలపై ఎన్టీఆర్ ది చెరగని సంతకం అని, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29 వర్ధంతిని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ప్రపంచ వ్యాప్తంగా ధ్వనించిందన్నారు. పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం ఇసుక దర్శి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై సమస్యలపై చర్చించారు. అనంతరం యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో పలు సిసి రోడ్లు గోకులాలను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికల పోటీలను ప్రారంభించారు.

## 158 రకాల పుష్పాలతో సాయినాధునికి అభిషేకం





చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో పాపరాజుతోట కొలువుదీరిన శిరిడి సాయిబాబా 34 వార్షికోత్సవం సందర్భంగా బాబా వారికి ఉదయం నుంచి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. సందర్భంగా 158 రకాల పుష్పాలతో బాబాకు పుష్పార్చన కార్యక్రమం వైభ వంగా నిర్వహించారు. అనంతరం 180 రకాల ప్రసా దాలతో సాయినాధునికి నైవేద్యం సమర్పించారు. భక్తుల పెద్ద సంఖ్యలో హాజరై బాబాను దర్శించు కున్నా రు. కమిటీ ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## పేదల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### – టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్ ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రమైన తాళ్లూరులో మండల పరిషత్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పార్లమెంటరీ కార్యవర్గ సభ్యులు కొండారెడ్డి, మనం రమేష్ బాబు, వల్లపనేని సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జి ఆర్.వెంకటరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, బిసి నాయకులు పిన్నిక రమేష్ బాబు, దర్శి నియోజక వర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఆర్.పరిశుద్ధరావు, నీటి సంఘం అధ్యక్షుడు శివ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు షేక్ బడే, సమర, కైపు రామకోటి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, మారం వెంకారెడ్డి, ఆది నారాయణ రెడ్డి, సాగర్, ఉపసర్పంచ్ కాశిరెడ్డి, షేక్ మదర్, ఛాట్ల డానీ, చంద్ర గిరి గురవా రెడ్డి, పీ. సూర్య నారాయణ, జాస్తి గిరి కృష్ణ, కుమ్మిత వెంకా రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే బి.ఎన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో ''స్వచ్ఛ ఆంధ్రు స్వచ్ఛ దివస్'' ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కరోనా వంటి పరిస్థితుల్లో శుభ్రత ఎంత ముఖ్యమో మనందరికీ తెలిసిందన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం నెరవేరుతుంది అన్నారు. మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే. బి ఎన్ విజయకుమార్ ప్రారంభించారు. అధికారులు ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కౌన్సిలర్లచే ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు, టిడిపి నాయకులు మన్నం ప్రసాదు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి బ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, రావిపాటి శ్రీనివాసరావు, నాగరాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు ఎన్టీఆర్ : మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఎన్టీఆర్ కొలువై ఉన్నాడని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, నందమూరి తారకరామారావు కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘన నివాళులర్పించారు. మండలంలోని జాగర్లమూడి వారి పాలెంలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగు



జాడల్లో నడుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కే వి సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు, స్థానిక నాయకులు జాగర్లమూడి మోహన్ రావు, ధూళిపాల వీరనారాయణ, జరుగుల ఆంజనేయులు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గుర్రం ఆదిశేకర్, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, నార్ని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన పంగులూరు, కొండమూరు, కొప్పెరపాడు, కొండమంజు లూరు, బయట మంజులూరు, ముప్పవరం, గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ముగిసిన జిల్లాస్థాయి క్యారమ్ బోర్డు టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

పొదిలి,మేజర్‌న్యూస్: యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్యారమ్ బోర్డు టోర్నమెంట్ శనివారం ముగిసింది.ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి 10,116లు సలాం, మహేష్ పొందారు.రెండవ బహుమతి రాయుడు, మమ్ములు రు.7,116లు మూడవ బహుమతి జోసఫ్, అఫ్రోజ్‌లు రు.5,116లు సాధించారు. గెలుపొందిన వారికి రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి మండలం టీడీపీ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్, మాజీ ఉప సర్పంచ్ జిలాని,సుబ్బారావు, భూషణంల చేతులమీదుగా ప్రైజ్ మని అందించారు.

## ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి: ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, శాసనమండలి విప్ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ధన్యాసి మాలకొండయ్య హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే







మాట్లాడుతూ మహనీయుని వర్ధంతి కార్యక్రమంలో శాసనసభ్యునిగా పాల్గొనటం తన అదృష్టమని తెలిపారు. శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో ఎప్పటికీ చిరస్మనుడిగా నిలిచిపోయే నాయకుడు శ్రీ నందమూరి తారకరామారావు గారని తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో 260మంది రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు, పార్లమెంట్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శివం శరణాలయంలో ఘనంగా నాగ సత్యలత జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు సతీమణి నాగ సత్యలత జన్మదిన వేడుకలు శనివారం స్థానిక అన్నవరప్పాడు లోని శివం ఫౌండేషన్‌లో ఘనంగా నిర్వహించారు. గుండ్లకమ్మ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆమె కేక్ కట్ చేయగా అనంతరం ఆమెకి పలువురు శుభాకాంక్షలు అందజేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆమె శివం పౌండేషన్ ఆవరణ లోని నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు ఆశ్రమానికి విచ్చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సైతం స్వర్గీయ నందమూరి రామారావుకు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అనాధలకు నాగ సత్యాలత చేతుల మీదుగా వస్త్రాల పంపిణీ జరిగింది. అదేవిధంగా నిరుపేద యువకుడు రమేష్ జీవన ఆధారానికి రూపాయలు రూ.45వేలు ఆర్థిక సహాయా నికి సంబంధించిన చెక్కును ఆమె అందజేశారు. సేవాసమితి అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ తమ సంఘం ద్వారా సమాజంలోని నిరుపేదలకు సహాయం చేయటానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో గుండ్లకమ్మ సాహిత్య సేవ సమితి అధ్యక్షులు మండవ సుబ్బారావు, దుగ్గినేని వెంకట్రావు, కాట్రగడ్డ రఘుపతి, ఒంగోలు నగర అభివృద్ధి సమితి అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి శ్రీహరి, మండవ లావణ్య, జి శ్రీనివాసరావు, కార్పొరేటర్ చింతపల్లి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 20న గొర్రెల మార్కెట్ యార్డు ప్రారంభం

### – ప్రారంభించనున్న ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లాలో గొర్రెల పెంపకం దారులు ఎదురుచూస్తున్న కనిగిరి సమీపం లోని పొగాకు బోర్డు కార్యాలయం ఎదురుగా గతంలో నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డును ఈనెల 20వతేది సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభిస్తారని ప్రకాశంజిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం (షీప్ సొసైటీ) అధ్యక్షుడు తోడేటిగోపి తెలిపారు. ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్రపశుసంవర్ధక సంచాలకులు టి.దామోదర నాయుడు, రాష్ట్ర షీప్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యన్.రజనీకుమారి,పశుసంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ కే.బేబీరాణి పలువురు రాష్ట్ర నాయకులు హాజరవుతారని కావున జిల్లాలోని గొర్రెల పెంపకందారుల సహకార సంఘ అధ్యక్షులు, సభ్యులు నియోజకవర్గ పరిధిలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొని గొర్రెల మార్కెట్ యార్డు ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తోడేటి గోపి తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల పాత్ర చాలా కీలకమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు ప్రతీ సంవత్సరం నిర్వహించే 15 రోజుల పాటు పునశ్చరణ తరగతులను (మొబిలైజేషన్) శనివారం పోలీసు కవాతు మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబలైజేషన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పునశ్చరణ తరగతులను జనవరి 18 నుండి ఫిబ్రవరి 4 వరకు నిర్వహిస్తున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు ఎంతో బలమైనశక్తిగా పోలీసుశాఖకు ఉపయోగపడుతున్నారన్నారు. అత్యాధునిక ఆయుధాల నిర్వహణ, ఉపయోగంతో పాటు ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వివిఐపి, ఎస్కార్ట్, పిఎస్‌వో, బాంబు స్క్వాడ్, బందోబస్త్ విధులు, మస్కట్రీ శిక్షణను అందించనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సిబ్బంది, ఆర్మ్ డ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మన ఇంటితో పాటు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తాళ్లూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియాల లలిత సాగర్, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు శాగం కొండారెడ్డి, మనం రమేష్, సుబ్బయ్య, ఐ.శ్రీనివాస్ రెడ్డి, పిన్నిక రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జి రాచకొండ వెంకట్రావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, మారం వెంకారెడ్డి, కైపు రామ కోటిరెడ్డి, డానీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన నవోదయ పరీక్షలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ ప్రవేశ పరీక్షను మండల విద్యాధికారిణి డి.సుజాత తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా మండల ఎస్సై బి.బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ ఈ నవోదయ ప్రవేశ పరీక్ష కోసం ఈ ఎగ్జామ్స్ సెంటర్ నందు 346 మంది విద్యార్థిని విద్యార్థులకు కేటాయించడం జరిగిందని, అందులో 169 మంది హాజరయ్యారని,177 మంది గైహాజరయ్యారని, విద్యార్థిని విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

## ఖైదీల ఆహార పదార్థాలను ఆకస్మిక తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కోర్ట్ ఆదేశాల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్‌ను ప్యానల్ న్యాయవాది సి.హెచ్.పోలయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఖైదీలకు అందుతున్న ఆహార పదా ర్థాల గురించి, ఆరోగ్య సమస్యల గురించి, వారికి అందు తున్న వైద్య సదుపాయాలు గురించి జైల్‌లో ఉన్నటువం టి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైల్ కానిస్టేబుల్ రమణయ్య, ఖైదీలు పాల్గొన్నారు.

## ఆనందబాబు మరణం పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం గోపాపురం గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ మండల మహిళా నాయకురాలు దండమూడి సంధ్యారాణి భర్త దండమూడి ఆనంద్ బాబు మరణం తెలుగుదేశం పార్టీకి, వ్యక్తిగతంగా తనకి తీరని లోటు అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలియచేశారు. తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బాధ్యత గా తీసుకుని విజయవంతం చేయడం లో ముఖ్య పాత్ర పోసించే వారు అని అన్నారు. గోపాపురం గ్రామ అభివృద్ధికి ఎంతో పాటు పడిన ఆనంద్ బాబు ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బేస్తవారిపేట మండల టిడిపి అధ్యక్షుడు సో రెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బేస్తవారిపేట బస్టాండ్ సెంటర్లో స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి బేస్తవారిపేటవారి మండలంలోని పలువురు టిడిపి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నట సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ స్థాపించిన 8 నెలలకే అధికారంలో తీసుకువచ్చిన ఘనత ఆయనదని కొనియాడారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్నం దాదాపు 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెబీకే పురం ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి,బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు దూదేకుల కాసిం పీరా



(సైదులు), బేస్తవారిపేట మండల ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి ముప్పూరి రాము, బల్లారి సుబ్బ రత్నం, బుద్దుల ప్రేమనంద్, రాష్ట్ర నూర్‌బాషా సంఘం జాయింట్ సెక్రటరీ దూదేకుల ఆదాం, పందిళ్ళపల్లె టిడిపి నాయకులు ఆవుల శ్రీనివాసరెడ్డి, చిన్న ఓబినేని పల్లె సర్పంచ్ బోయిల్ల శనీశ్వర రెడ్డి, దూదేకుల హుస్సేన్, బిసు అరుణ్ కుమార్, అవ్వారి రామకృష్ణ, సందు రమేష్, జి.అనిత, దూదేకుల నాగూర్, న్యూ స్వప్న హోటల్ యజమాని సత్యేలి కృష్ణ యాదవ్, కొరముట్ల శీను, ఆకుల శీను, వార్డ్ మెంబర్ దూదేకుల శివ, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పుస్తకావిష్కరణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉల్లాస్ పుస్తక పంపిణీ కార్యక్రమం ఏపీఎం దేవరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరూ అక్షరాసులు కావాలని వారికి చదవడం రాయడం రావాలని అప్పుడు మాత్రమే వారు అక్షరాస్యులుగా నిర్ధారించబడతారని తెలియజేశారు. ప్రతి స్త్రీ అక్షరాసులైనట్లయితే వారి కుటుంబం బాగుపడుతుందని తద్వారా వారికి ఆర్థిక ఇబ్బందులు ఏమీ ఉండవని తెలిపారు. అదేవిధంగా ఈ



స్కీములు తెచ్చి ప్రతి ఒక్కరికి చదువు నేర్పాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాస్ రావు, ఎంఈఓ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారాబత్తుల సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, శాగం కొండారెడ్డి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, సమర, షేక్ బడే, డానీ, సూర్య నారాయణ, ఏపిఎం దేవరాజు, అకౌంటెంట్ కుమారి, వాలంటరీ టీచర్స్, వివోఏలు హాజరయ్యారు.

## హిందూ మహాప్రస్థానం అభివృద్ధికి సహాయపడండి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు 70శాతం పూర్తి కాగా స్మశానంలో కర్మ కాండలకు రూమ్, బోర్, డోర్‌లూ స్మశానంలో మట్టి నిర్వహణ అన్ని పూర్తి కాగా దహనం చేసేందుకు పెద్ద స్లాబ్‌తో కూడిన రూమ్ నిర్మాణం, స్మశానం చుట్టూ కంచె ఏర్పాటు పనులు, రూమ్‌లలో బండలు పనులు మిగిలిపోయాయని వాటి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొట్టె జగన్ కోరారు. కొంత మేర పనులకు తర్లుపాడులో మహాప్రస్థానం అభివృద్ధి కొరకు ఇప్పటివరకు దాతలు సహకరించారని ఇంకా కొరవ



పనులకు దాతలు ఉంటే ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దహనము చేయు ప్రదేశంలో స్లాబ్ నిర్మాణం కోసం, స్మశాన వాటిక చుట్టూ కంచె నిర్మాణానికి దాతల కోసం ఎదురు చూస్తున్నారు. ఎవరైన దాతలు ఉంటే కొట్టె జగన్ 6304109799 ఫోన్ పేకి పంపగలరన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో శనివారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర నూర్‌బాషా సంఘం జాయింట్ సెక్రటరీ దూదేకుల ఆదాం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూర్‌బాషా సంఘం నాయకులతో కలిసి ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. సోమవారంపేట ఆశ్రమంలో పేదలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా



సంఘం నాయకులు దూదేకుల హుస్సేన్ దూదేకుల సిద్దయ్య, మాజీ ఆర్మీ దూదేకుల బాబులయ్య, దూదేకుల ఇమామ్, దూదేకుల చిన్న ఖాదర్ (కాలై) అప్సర, దూదేకుల నాగూర్, నూర్‌బాషా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్కే ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అందరు సామాన్యులు గానే పుడతారు కానీ అసామాన్యులుగ ఎదిగేవారు కొందరే డబ్బు సంపాదించడమే తాము పనిచేసేరంగంలో ఉన్నత స్థానానికి వెళితేనో అసామాన్యులుగా మారరు ప్రజల జీవితాలలో మార్పులు తెచ్చిన వారే అలా గుర్తింపు తెచ్చుకుంటారని అలాంటివారు చాలా అరుదుగా ఉంటారని ఎన్టీఆర్ అలాంటి కోవలోకి వస్తారని టిడిపి సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీ రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం నిజాంపట్నం పార్టీ కార్యాలయంలో రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఈరోజు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందంటే దానికి ఎన్టీఆర్ వేసిన పునాదులే



కారణమన్నారు. తెలుగు వాళ్ళు అంటే మద్రాసిలే అనుకుంటే పరిస్థితినుంచి తెలుగువారు అనుకునే గుర్తింపును తెచ్చి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించి కేకులు కత్తిరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇమ్రాన్ ఖాన్ ,జిలాని, బిక్షాలు, శివాంజనేయులు, నరసింహారావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రక్తదానానికి విశేష స్పందన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ.శే నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు, లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ (మహ రక్తదాన) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు విరివిగా పాల్గొని, రక్తదానం చేసి ఎన్టీఆర్‌కు ఘణ మైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, కొప్పు ల నరసింహులు, మహేష్, ముప్పూరి శ్రీనివాసులు, సుబ్బరాయుడు, కమల పాటి చంద్రమోహన్, వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, శివ నాగేంద్ర, శీను, బాల సుబ్బయ్య, సాయి రెడ్డి, వర వీరాంజ నేయులు, తెలుగుదేశం, బిజెపి, జనసే న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి ఆలయంలో దీపోత్సవం



కర్లపాలెం, మేజర్ న్యూస్.జనార్ధనస్వామి దేవాలయంలో ఘనంగా మహిళలు దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కర్లపాలెం జనార్ధన స్వామి దేవాలయం లో ధనుర్మాసంను పురస్కరించుకుని బునీల జనార్ధన స్వామి వారికి శయనోత్సవం,దీపోత్సవంలను అర్చకులు బృందావనం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యం లో నిర్వహించారు. తామర పూలతో పూజ,తామర విత్తనాలతో హోమం, ఆండాళ్ తయార్ గోష్టి వారిచే లక్ష్మీ అష్టోత్తర పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంతం శ్రీనివాసాచార్యులు శ్రీదేవి, కంకిపాటి కృష్ణమూర్తిరాజు,నాగరాజు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా పిట్టలవాని పాలెం మండల టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పుల మాలలు వేసి నివాళి అర్పించిన మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, టిడిపి మహిళా అధ్యక్షురాలు గ్లోరీ యానెట్, బాపట్ల మైనార్టీ పార్లమెంటు అధ్యక్షుడు ఖాసీం, కలకోటి కిషోర్ రెడ్డి, వెంకటపతి రాజు, టిడిపి నాయకులు నారాయణ, తదితర నాయకులు అభిమానులు.






# పేదల పాలిటి పెన్నిధి ఎన్టీఆర్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్లో మండల టిడిపి శ్రేణులు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తదనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, మాజీ జెడ్పిటిసి రావి భాషాపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాస్, మాజీ సొసైటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలుగొండ రెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పి.గోపీనాథ్, నంబుల లక్ష్మయ్య, చౌదరి, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, వెన్న.రాజారాం రెడ్డి, ఏరువా వెంకట్ రెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, నరసింహులు, షేక్ ఖాసిం వలి, గంగాధర్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**హనుమంతునిపాడులో...**

మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వ్యవస్థాపక తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్ధంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతిరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 23 పంచాయతీల అధ్యక్ష కార్యదర్శులు తెలుగుదేశం నాయకులు మురహరి నరసయ్య, గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి కుందూరు నారాయణ రెడ్డి శ్యామల చిన్న వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, మల్లెబోయిన గంగరాజు కత్తి కిషోర్, బలసాని కోటయ్య, తాతపూడి బుజ్జి, మాసిపోవు ఎర్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, కాటేపల్లి చిన్నఆవులయ్య, గుమ్మ చిన్నకొండయ్య, వెలనాటి చిన్నకోటయ్య, ఎలనాటి బలరాం, దారా నారాయణ, తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావుకి పూలమాల వేసి నివాళులర్పించటం జరిగింది.

**కనిగిరిలో...**

పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన మహోన్నత వ్యక్తి మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సంధర్భంగా స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి ,యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ ,రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,కొలిపర్తి మారుతీ కుమార్, కొట్టే నాగ ప్రసాద్ ,మన్నం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు .

**గిద్దలూరులో...**

పట్టణంలోని శ్రీవిట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ అన్న ఎన్టీఆర్ నినాదాలతో మహనీయుడిని కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ తేలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సహకారంతో నిర్వహించిన 'లెజెండరీబ్లడ్ డొనేషన్ డ్రైవ్' కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ, నందమూరి అభిమానులు 206మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ నాయకులు జేవి నారాయణ, పిడతల రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**పామూరులో...**

రక్తదానం మహాదానం అని ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం వల్ల లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో లెజెండరీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించి మొదటగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మార్నేని రామకృష్ణ, గుంటుపల్లి శ్రీనివాసులు, డివి. మనోహర్, షేక్ గౌస్ బాషా, దయిండే శివశంకర్, కొండిశెట్టి రమణయ్య, దర్శి ఏడుకొండలు, సంధాని, షేక్ ఖాజా రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

**సి.ఎస్.పురంలో...**

తెలుగుదేశం వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను శనివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాటాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సర్పంచులు శ్రీరాంపద్మావతి, కామనబోయిన వెంకటస్వామి, మద్దిశెట్టి శైలజ నరసింహ, ఉపసర్పంచ్ పి.నరసయ్య, నాయకులు జె.లక్ష్మీదేవి, యన్.సి.మాల కొండయ్య, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణంరాజు, పునుగుపాటి రవికుమార్, సయ్యద్ దౌలత్ బాషా, కె.వెంకటకొండయ్య, బోయిన మాలకొండయ్య, డి.మోహనరెడ్డి, వెంకటనారాయణ, తిరపతయ్య, సుబ్బయ్య, లక్ష్మణ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కురిచేడులో...**

మండల పరిధిలోని స్థానిక యంపిడిఓ కార్యాలయ ఆవరణలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద 29 వ వర్ధంతి వేడుకలు శనివారం దర్శి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ పాల్గొని విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడారు. ఆవుల మంద గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టిపాటి వెంకటేశ్వర్లు, బస్సు రామయ్య ఆధ్వర్యంలో పూలదండ వేసి గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మూడు వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెలుగుదేశం దర్శి నియోజకవర్గ నాయకులు కడియాల లలిత సాగర్ దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు పీడతల నెమిలయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మస్తాన్వలి మండల నీటి సంఘం అధ్యక్షులు ఉన్నగిరి కోటేశ్వరరావు, గడ్డం బాలయ్య ఎస్కే సునీల్, ఎస్.కె ఫౌండ్రి సుభాని చంద్ర రెడ్డి, సుబ్బారావు, పెద్దిరెడ్డి మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, బస్సు రామయ్య, గంధం గురునాథం, మస్తాన్, రవి పావులూరి కోటిలింగం కొలిశెట్టి కాశి, కాళ్ళ వెంకటేశ్వర్లు, పడమర వీరయ్య పాలెం మాజీ సర్పంచులు గణపతి శేషయ్య, రాయపాటి శ్రీను, మండలంలోని నాయకులు సర్పంచులు తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**పామూరులో...**

టిడిపి వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మహానేత ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని పామూరు మండలంలోని రేగిచెట్లపల్లి గ్రామంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) పాల్గొన్నారు.

**పొదిలిలో...**

స్థానిక పట్టణ పెద్ద బస్టాండ్ సెంటర్లో శనివారం మాజీ సీఎం దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు, అభిమానులు ఘన నివాళులు అర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి పొదిలి మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, మాజీ జెడ్పిటిసి కాటూరి పెద్దబాబు, బెల్లంకొండ అధినేత బెల్లంకొండ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంస,, మాజీ సర్పంచులు కాటూరి చినబాబు, స్వర్ణ గీత, మాజీ మండల కన్వీనర్ ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ప్రముఖ న్యాయవాది షేక్ షబ్బీర్, మాజీ శివాలయం చైర్మన్ సామంతుపూడి నాగేశ్వరావు, నాయకులు రసూల్, టిడిపి ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, పోపురి నరేష్ బాబు, పొల్ల నరసింహారావు, షేక్ మొహమ్మద్, నారాయణస్వామి, మైనారిటీ నాయకులు ముల్లా ఖయ్యూం, షైక్ అల్లా బకాష్, సరైనోడు, ముల్లా జిలాని, మహిళా నాయకులు గౌసియా, ఎస్సీ సెల్ నాయకులు ఠాగూర్ నాగేశ్వరరావు, షేక్ బుడ్డి జిలాని, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున పలువురు నాయకులు పాల్గొన్నారు.

**పంగులూరులో....**

స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండలంలోని కొండమూరు గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైటల్ హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడారు. మొదటి గురువారం అన్ని రకాల మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు ,నరాల స్పర్శ పరీక్షలు, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష ,గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ ఉచితంగా చేస్తామని అన్నారు. అన్ని రకాల పరీక్షల మీద రాయితీలు కూడా ఇస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 170 మందికి ఉచితంగా ఓపి, బీపీ, షుగర్, పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వైటల్ హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ వందనం, ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ కె.సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, శ్యామ్ కుమార్, అనిల్, వైటల్ హెల్త్ కేర్ ఆర్గనైజర్ రాజేష్, ప్రాక్టీషనర్ ఎం.శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.













# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## నైపుణ్యాలతో ఉన్నత స్థానానికి ఎదగాలి

## మెగా జాబ్ ఫెయిర్‌లో ఎమ్మెల్యే ఏలూరి

### 217 మంది డిగ్రీ, బీటెక్ యువతీ యువకులు హాజరు

పర్చూరు, మేజర్‌న్యూస్: యువత తమలోని నైపుణ్యాలను వెలికితీసి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్‌ఆర్ కో ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యువతీ యువకులు కృషి పట్టుదలతో భవిష్యత్తుకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందడుగు వేయాలన్నారు. రేపటి భవిష్యత్తుకు మేధస్సు పెట్టుబడని వివరించారు. ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడమే తల్లిదండ్రులకు మీరిచ్చే బహుమతి అన్నారు. నియోజకవర్గంలోని యువత యువకుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తన వంతు బాధ్యతగా జాబ్ ఫెయిర్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉన్నత ఆశయంతో ప్రతి ఒక్కరి భవిష్యత్తును తీర్చిదిద్దేలా ఆర్భాటం లేకుండా క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాన్ని పంపించి వారి వివరాలను నమోదు చేసి అవకాశాలకు అనుగుణంగా వారి విద్యార్హతను బట్టి ఈ జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని వివరించారు. జాబ్ ఫెయిర్‌కు 250 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఐటీ కంపెనీ ఫాంగ్ టెక్ ల్యాబ్ అధినేత జిల్లెల్లముడి వెంకట్, హెచ్‌ఆర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ పాల్గొన్నారు.



# తెలుగు నేలపై చెరగని సంతకం ఎన్టీఆర్: ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగు నేలపై ఎన్టీఆర్‌ది చెరగని సంతకం అని, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29 వర్ధంతిని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ప్రపంచవ్యాప్తంగా ధ్వనించిందన్నారు. పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించి, ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. పరిపాలనా పరంగా ఎన్నో సంస్కరణలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న చంద్రబాబు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. 40 ఏళ్లుగా అధికారంలో ఉన్న లేకున్నా పసుపు జెండా గౌరవం తగ్గకుండా పార్టీ కోసం కృషి చేస్తున్న నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇసుక దర్శి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై సమస్యలపై చర్చించారు. అనంతరం యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో పలు సిసి రోడ్లు గోకులాలను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికల పోటీలను ప్రారంభించారు.

# ప్రభుత్వ ఫలాలు పేదలందరికీ అందాలి

## రూ.13 లక్షలతో సిసి రోడ్డు, శుద్ధ జల కేంద్రం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన పేదరందికీ అందాలని రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని శింగరకొండపాలెం వద్ద పల్లెపండుగలో భాగంగా మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంటు రహదారి ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసన సభలో ఆయన మాట్లాడుతూ సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పూర్తిగా గ్రామస్తుల అవసరాలపై దృష్టి సారించాలన్నారు. అర్హులైన వారికి గ్యాస్ పథకం అందుతుందా లేదో పరిశీలన చేయాలన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ సాయం అందని వారిని గుర్తించి వారికి సాయం చేయాలన్నారు. ఎక్కువ పర్యాయాలు ఇలాంటి సమస్యలే ఉత్పన్నమవుతున్నట్లు చెప్పారు. తహసీల్దార్ జీ. శ్రీచరణ్, ఎంపీడీవో బి.సింగయ్యలకు ఆ బాధ్యత అప్పగించారు. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ డబ్బులన్నీ లాగేసుకున్నారని, కూటమి ప్రభుత్వంలో తిరిగి గ్రామ పంచాయతీలకే నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో తాను గ్రామాలలో పర్యటించే వరకు మురుగు కాలువల గురించి అధికార యంత్రాంగం ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతుందని ప్రశ్నించారు. గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయాలు పక్కన పెట్టాలని సూచించారు. ఎస్సీ కాలనీలో నిర్మించిన సిమెంటు రహదారిని, విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద 3 లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.





# ఒంగోలును సుందరంగా తీర్చిదిద్దుతాం

## మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' చేపట్టాలి

## సమ్మర్‌స్టోరేజ్ కట్టపై పరిసరాలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా, మేయర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలందరి భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన ప్రకాశం జిల్లా ఆవిష్కృతమవుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మామిడిపాలెంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు-1 గట్టున ఉన్న యోగా సెంటర్ సమీప ముళ్ళచెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం రోజున 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, వివిధ వర్గాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సంపన్నవంతమైన జిల్లా ఆవిష్కరణకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మామిడిపాలెం చెరువు కట్ట చుట్టూ శుభ్రం చేయించి ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో దేవుడు ఎన్టీఆర్: ఎమ్మెల్యే వేగేశన





బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ వర్థంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాపట్ల పట్టణ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సంపూర్ణ మద్య పానం నిషేధం అమలు చేయడానికి అద్భుత నిర్ణయాలు వహించి, మద్యపానరహిత సమాజాన్ని కోరుకునే ప్రజాసామ్యవాదులకు ఆదర్శంగా అమలు చేసిన ముఖ్యమంత్రిగా చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసి, నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. 2 రూ.లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, టిడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపిపి మానం విజేత,తోట నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, పల్లం సరోజిని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాండ్ర సాంబశివరావు జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయ లక్ష్మి పురం లోని మాజీ సైనికుల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమర్ధత కలిగిన నాయకత్వ పటిమతో అసోసియేషన్ ను ముందుకు తీసుకువెళ్తున్న ఎంపీటీసీ తాండ్రను మాజీ సైనికులు దుశ్శాలువాతో సన్మానించి, పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాలు అందించి తమ నాయకుడిపై అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కేక్ కటింగ్ చేపించి మితాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రటరీ అసోది రామకృష్ణా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, కృష్ణారావు, నిజాముద్దీన్ సహా మాజీ సైనికులు భారీగా పాల్గొని శుభా కాంక్షలు తెలియ జేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేసిన అప్పికట్ల భర్తిపూడి గ్రామస్తులు



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమములో నాయకులు, ప్రజలు బాపట్ల మండలం అప్పికట్ల, భార్తిపూడి గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ జిలాని, సర్పంచులు: రాజేష్, అమరేష్ లు పాల్గొన్నారు. ఇనుగంటి గాంధీ, అమర్నాథ్, విజయ, సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుమల కొండపై భక్తులను దళారీలు మోసం



రేపల్లే, మేజర్‌న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో అవినీతికి ఆద్యం పోస్తున్నారని దానికి నిదర్శనం తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలేనని వైయస్సార్ పార్టీ లీగల్ సెల్ సభ్యులు బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కూనపరెడ్డి సాంబశివరావు ఆరోపించారు. టిడిపి అధికార ప్రతినిధి చెంచు వేణుగోపాలరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేస్తూ జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. వీఐపీ దర్శనంకు 25000 ప్రోటోకాల్ దర్శనంకు 50,000 ఉద్యోగుల దర్శనంకు పదివేల నుంచి 15000 వరకు భక్తుల నుంచి అక్రమంగా అర్జిస్తున్నారని ఆరోపణ చేశారు. భక్తి కేంద్రాన్ని లాభాల కేంద్రంగా మార్చేశారన్నారు బస్సు ఎక్కిన చోట నుంచి తలనీలాలు దర్శనం లడ్డూల కౌంటర్ షాపుల వద్ద దళారీ వ్యవస్థ తిష్ట వేసి భక్తుల వద్ద నుండి దోచుకుంటుందని ఆరోపించారు. ఇలాంటి వారిపై టిటిడి పాలకమండలి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం బాపట్ల అంబేద్కర్ సెంటర్ వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు లు, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా కలిసి హెల్మెట్ ధరించడం పై వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి. వీ. రంగారావు వాహన చోదకులకు హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వాహనాలు నడిపే వారు ఎటువంటి ట్రాఫిక్ నియమాలు పాటించాలి అనే అంశాల మీద అవగాహన కల్పించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. బాపట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలని వాహన చోదకులు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ పై ఇద్దరు మాత్రమే ప్రయాణం చేయాలని మద్యం తాగి వాహనం నడపరాదని ఆయన అన్నారు. మరొక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ వాహన చోధకులు విధిగా ట్రాఫిక్ నియమాలను వాహనాలు నడపాలని మన బాపట్ల జిల్లాలో ఉన్నటువంటి హైవే రోడ్డులో విలేజ్ లకు వెళ్లే మార్గాలు కలుపుతూ ఏర్పాటు చేశారు ఇలాంటి జంక్షన్ వద్ద ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాల్లో నివారించడానికి సహాయ పడాలని చిన్నపిల్లలకు తల్లిదండ్రులు వాహనాలను నడుపుటకు యువ్వరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ అంకమ్మరావు, కిషోర్ బాబు, రహదారి భద్రత రవాణా శాఖ ప్రభుత్వ డాక్టర్ నరేంద్ర, రవాణా శాఖ శాఖ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,వాహన చోధకులు పాల్గొన్నారు.

# సుస్థిర అధికారంతోనే ఎన్టీఆర్ ఆత్మకు శాంతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధికారాన్ని సుస్థిరం చేసుకున్నప్పుడే ఎన్ టి రామారావు ఆత్మ శాంతిస్తుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నక్కా ఆనందబాబు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కార్యకర్తలతో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు అందరూ గతాన్ని గుర్తించుకోవాలని 2019 నుంచి 24 వరకు అనేక కష్టాల నుంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మండలపార్టీ అధ్యక్షుడు శేషుబాబు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్



రేపల్లే, మేజర్‌న్యూస్: తెలుగు వారి గుండెలలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి పుష్కరించుకొని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పాలు అందజేశారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా యావత్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. కృష్ణ పశ్చిమ నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధర రావు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున్న ఉన్న పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే లక్ష్యంగా 2రూపాయల కిలోబియ్యం, జనతావస్త్రాలు, పక్కాగృహాల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను తొలిసారిగా ప్రవేశపెట్టి సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా అన్న ఎన్టీఆర్ నిలిచారని చెప్పారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తే, చంద్రబాబు తెలుగువారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ నడచిన మార్గం స్ఫూర్తి దాయకమని ఆయన చూపిన మార్గంలో టీడీపీ కార్యకర్తలు నడవాలని సూచించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జిపి రామారావు జి వి నాగేశ్వరావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి పురపాలకంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రదర్శన




అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలకంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రదర్శన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం మేనేజరు వి.శ్రీదేవి మాట్లాడుతూ ఇళ్ల చెంతకు వచ్చే సిబ్బంది సేవల్ని గృహస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురపాలక కార్యాలయం నుంచి మెప్మా కార్యాలయ, సదివాలయ సిబ్బందితో కలిసి ప్రదర్శన గావించారు. అనంతరం కార్యాలయం ఎదుట మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఉదయం తొమ్మిది గంటలకు పట్టణ శివారు గరటయ్యకాలనీ వద్ద పారిశుద్ధ్య కార్మికులు,పట్టణ ప్రముఖులచే ప్రదర్శన నిర్వహించారు.

## స్వచ్ భారత్‌తో ప్రజలకు ఉపయోగం

**-ఎం ఆర్ కే మూర్తి**



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివత్ కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరం డిస్టిబూటర్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో భాగంగా చెరుకుపల్లి గ్రామంలో జరిగిన అవగాహనా ర్యాలీలో గ్రామ టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామంలోని వీధులను స్వయంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులు, నాయకులు, సచివాలయం సిబ్బంది చేత స్వచ్ఛత దివస్ యొక్క ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఈవో ఆర్ అండ్ పి ఆర్ శ్రీనివాసన్, పంచాయతీ కార్యదర్శి విజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, దివి రాంబాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పికట్ల గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, సినీ రాజకీయ రంగాలలో అద్వితీయ చరిత్రను సొంతం చేసుకున్న చరితార్థుడు, సంక్షేమ యుగానికి ఆంధ్రుడు తెలుగు జాతికి ఆరాధ్యుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుత్తికొండ రాజేష్ రజిని( సర్పంచ్) ఆకు రాజు రాజేశ్వరి, తెదేపా జిల్లా కార్యదర్శి ఇనుగంటి గాంధీ, తెదేపా నాయకులు: ఆ చంటి అమరేష్( సర్పంచ్) విజయ్ కుమార్, ఆ చంటి రమేష్ జయంతి, కుర్ర సాయిబాబు, ఇనగంటి శ్రీకాంత్ నీటి సంఘం అధ్యక్షులు, కుర్ర ప్రభాకర్ రావు, అమర్నాథ్, ఇనుగంటి సత్యనారాయణ, హుస్సేన్ బుడా, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# స.హ చట్ట ద్విదశాబ్ది ఉత్సవాలకు శ్రీకారం

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా సహచట్ట ద్విదశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, చట్టాన్ని మరింత వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సమాచార కమిషనర్ పి. శామ్యూల్ జోనాథన్ పిలుపునిచ్చారు. శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ద్విదశాబ్ది ఉత్సవాలకు ఆయన శ్రీకారం చుట్టారు. స్త్రీ శక్తి భవన్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు అధ్యక్షత వహించారు. శామ్యూల్ మాట్లాడుతూ సహ చట్టం నిర్వీర్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. జిల్లా అధికారులు ప్రతి నెల మూడో శుక్రవారాన్ని సహ చట్ట దినోత్సవం గా పాటిస్తూ సహచట్ట అమలును పర్యవేక్షించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి, ఆంధ్రప్రదేశ్




ప్రభుత్వం కూడా త్వరలో వెబ్ పోర్టల్ ద్వారా సహ దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో కార్యకర్తలు శామ్యూల్ ను ఘనంగా సన్మానించారు. కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ వారు ప్రచురించిన వారోత్సవ కరపత్రాలను కమిషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీపార్వతి, శ్రీనివాస్,మౌనిక, నాయకులు యు వి రామారావు, ఫోరం సభ్యులు జీవి, గురజాల శ్రీనివాసరావు, మానం అప్పారావు,కరణం రవీంద్ర, మానవత సభ్యులు ప్రసన్న, వంకాయలపాటి హరిబాబు, వాసుదేవరావు, కేశవులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు బొలగాని వెంకటేశ్వర్లు, మోహన్ కుమార్, న్యాయవాది జమ్రుద్ భాష, గుదే రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో వద్ద స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐలాండ్ సెంటర్లలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.చీపురులను చేత బూని బస్ స్టాండ్ ను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా వనజ ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుందరమ్మ, ఈ ఓ ఆర్ డి శ్రీనివాసరావు, సర్పంచ్ నక్కా లలిత కుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తదితరులు పాల్గొన్నారు

## నాటుసారా తయారు చేసే బెల్లపు ఊట ధ్వంసం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారా తయారీ కై దాసి ఉంచిన 300 లీటర్ల బెల్లపు ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు నగరం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ మాటూరి శ్రీరామ్ ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారుల ఆదేశాల మేరకు నిజాంపట్నం మండలం దిండి పంచాయితీ అదవల పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా బెల్లపు ఊటతో పాటు సారా తయారీ చేసే బట్టీనికూడా జాన్సన్ చేసినట్లు సీఐ తెలిపారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## ఎన్టీ రామారావు జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ కల్పించేందుకు తెలుగుదేశం పార్టీని నందమూరి తారకరామారావు స్థాపించారని టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు మండల టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ లోని ఎన్టీఆర్ బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నక్కల వెంకటస్వామి,జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య,కుంచాల నాగిరెడ్డి, ప్రకాశరావు, పిట్టు చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ షేక్ బాజీ, కర్లపాలెం ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్ భాష, కుమ్మరిగుంట దాసు,గఫూర్ ,పేరలి దనుంజయ్, జనసేన పార్టీ నాయకులు కృష్ణ, చిలకల సురేంద్ర, బొట్టుల రాజు,కట్టా సుజాత, కరిముల్లా గఫూర్ అజిమ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కూరగాయల వితరణ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాను సారం అల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా అల్లూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నిజాంపట్నం నాగరాజు అధ్యక్షతన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు కూరగాయలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోవిలంపాడులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామంలో తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, టిడిపి వ్యవస్థాపకుడు, మాజీముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జైతెలుగుదేశం జోహార్ ఎన్టీఆర్ అంటూ భారీగా నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతిని విశ్వవ్యాప్తంగా పరిచయం చేసి సినీ ,రాజకీయ రంగంలో రాణించి ప్రపంచ వ్యాప్తంగా ప్రజల అభిమానాన్ని పొందిన మహనేత ఎన్టీ రామారావు అని అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్



బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపీడీవో

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచడానకి గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి ఎం .శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ వ్యాపారస్తులు గ్రామ ప్రధాన రహదారులలో చెత్తను వేయకుండా పంచాయితీల పారిశు ద్ధ్య కార్మికులకు అందించినట్లయితే పరిశుభ్రతతో పాటు పర్యావరణానిని కూడా కాపాడిన వారమవుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నర్రా సుబ్బయ్య మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి



ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి రవిశం కర్, టిడిపి నాయకులు నాయుడు గోపి, పీతా సాయిబాబు, ఖాదర్ బాబు, జనసేన నాయకులు నరేష్ యాదవ్, వ్యాపార వర్తక సంఘ నాయకులు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.ఇదిఇలా ఉండగా నిజాంపట్నం మేజర్ పంచాయితీలో ప్రధాన కూడలిలో చెత్త వేయుటకు డస్ట్ పిన్నులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక నటరాజ్ కూడలిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రపంచంలోనే తెలుగు ఉనికికి గౌరవమైన ప్రతిష్ట చేకూర్చిన, మహనీయులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మురళి, తెలుగుదేశం టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, లాయర్ కాశయ్య, టి.ఎన్.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, చంటి, వెంగల్ రెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి,



తెలుగుదేశం 7వ వార్డు సభ్యులు షేక్ హర్షద్, కటికల దానం, నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద దోర్నాల్లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకుబ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్.రఫీ, పటాన్ ఖాన్, రామ్ కెట్టి కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొమరోలులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఆంజనేయ దేవాలయ కూడలిలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఈఓఆర్డి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలలో మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ కార్యాలయాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచేదానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఎవరికి వారు పరిశుభ్రతను పాటించడానికి, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిబద్ధతతో విధులు నిర్వహించాలి: సిఐ సోమశేఖర్

కొండెపి, మేజర్‌న్యూస్: కొండెపి సర్కిల్ ఆఫీస్ నందు కొండెపి సర్కిల్ పరిధిలోని మర్రిపూడి, పొన్నలూరు, కొండెపి, పోలీస్ సిబ్బందితో శనివారం సిఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో డ్రిల్ నిర్వహించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ సిబ్బందికి ఆరోగ్య విషయాల గురించి, ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అదే విధంగా డ్యూటీలో నిబద్ధతతో పని చేయాలని, సిబ్బంది కేటాయించిన గ్రామాల్లో కోడి పందాలు, పేకాటలు, అసాంఘి కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని తెలపడం జరిగింది. అదేవిధంగా సిబ్బందికి గ్రీవెన్స్ కండక్ట్ చేయడం జరిగింది. సిబ్బందికి కుటుంబ సమస్యలు ఉన్న, డ్యూటీ విషయంలో ఇబ్బందులు ఉన్న



ఎటువంటి విషయాలు అయినా గాని గ్రీవెన్స్ రోజు తెలియపరచని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండెపి ప్రేమ్ కుమార్, ఎస్సై పొన్నలూరు అనుక్, మర్రిపూడి ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రశాంతంగా నవోదయ పరీక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలు నిర్వహిం చారు. ఈ ప్రవేశ పరీక్షలకు మొత్తం విద్యార్థినీ విద్యార్థులు 312 హాజరు కావ లసి ఉండగా 179 మంది విద్యా ర్థులు విద్యార్థులు మాత్రమే హాజర య్యారు. 133 మంది పరీక్షకు హాజరు కాలేదని జవహర్ నవోదయ విద్యాల యం పరీక్షల నిర్వహణ చీఫ్ ఝూన్సీ లక్ష్మీబా యి తెలియజేశారు. ఈ పరీక్షల నిర్వహ ణలో జవహర్ నవోదయ విద్యా లయం సిబ్బంది భారతి అబ్జర్వర్‌గా వ్యవహరి ంచగా మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహి స్తున్న జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షల తీరును పర్యవేక్షించారు. పరీక్షలను విజయవం తంగా నిర్వహించి నట్టు బి.మస్తాన్ నాయక్ తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని మార్టూరు ఎంపిడిఓ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మార్టూరు పంచాయతీలో ఈవో తన్నీరు శ్రీనివాసరావు నేతృత్వంలో శనివారం ఆరు చెత్త రిక్షాలను స్థానిక కూటమి నాయకులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్టూరు పట్టణంలో విపరీతమైన కాలుష్యం ఉందని దానిని నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ చెత్త సేకరణ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో, ఈవో పిఆర్ ఆర్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ నాయ కులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఎన్టీ రామారావు 29వ వర్ధంతి

వేటపాలెం, మేజర్‌న్యూస్: నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథులు బిసి సెల్ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి నాసిక వీరభద్రయ్య, కృష్ణ రామన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉమ్మిటి శివ శంకర్ రావు, వెంకట సుబ్బారావు, బైనదుర్గ మల్లికార్జున జనార్ధన్, రాజేష్, యల మంద, జనసేన చేనేత విభాగం అధ్యక్షు లు కర్ల తేజ వర్మ, తాతచార్యులు, రవి, కోటేశ్వరరావు, రామన్నపేట గ్రామ ప్రజ లు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సంయుక్తంగా పాల్గొ ని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### – టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్ ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రమైన తాళ్లూరులో మండల పరిషత్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఓబులరెడ్డి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పార్లమెంటరీ కార్యవర్గ సభ్యులు కొండారెడ్డి, మనం రమేష్ బాబు, వల్లపనేని సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జి ఆర్.వెంకటరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, బిసి నాయకులు పిన్నిక రమేష్ బాబు, దర్శి నియోజక వర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఆర్.పరిశుద్ధరావు, నీటి సంఘం అధ్యక్షుడు శివ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు షేక్ బడే, సమర, కైపు రామకోటి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, మారం వెంకారెడ్డి, ఆది నారాయణ రెడ్డి, సాగర్, ఉపసర్పంచ్ కాశిరెడ్డి, షేక్ మదర్, ఛాట్ల డానీ, చంద్ర గిరి గురవా రెడ్డి, పి. సూర్య నారాయణ, జాస్తి గిరి కృష్ణ, కుమ్మిత వెంకా రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు ఎన్టీఆర్ : మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఎన్టీఆర్ కొలువై ఉన్నాడని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, నందమూరి తారకరామారావుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘన నివాళులర్పించారు. మండలంలోని జాగర్లమూడి వారి పాలెంలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగు



జాడల్లో నడుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె వి సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు, స్థానిక నాయకులు జాగర్లమూడి మోహన్ రావు, ధూళిపాల వీరనారాయణ, జరుగుల ఆంజనేయులు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గుర్రం ఆదిశేకర్, బొర్రెడ్డి ఓబుల్ రెడ్డి, నార్ని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన పంగులూరు, కొండమూరు, కొప్పెరపాడు, కొండమంజు లూరు, బయట మంజులూరు, ముప్పవరం, గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ముగిసిన జిల్లాస్థాయి క్యారమ్ బోర్డు టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

పొదిలి,మేజర్‌న్యూస్: యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్యారమ్ బోర్డు టోర్నమెంట్ శనివారం ముగిసింది.ఈ టోర్నమెంట్ లో ప్రధమ బహుమతి 10,116లు సలాం, మహేష్ పొందారు.రెండవ బహుమతి రాయుడు, మమ్ములు రు.7,116లు మూడవ బహుమతి జోసఫ్, అఫ్రోజ్‌లు రు.5,116లు సాధించారు. గెలుపొందిన వారికి రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి మండలం టీడీపీ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్, మాజీ ఉప సర్పంచ్ జిలాని,సుబ్బారావు, భూషణంల చేతులమీదుగా ప్రైజ్ మని అందించారు.

## ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి: ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, శాసనమండలి విప్ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మాలకొండయ్య హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే







మాట్లాడుతూ మహనీయుని వర్ధంతి కార్యక్రమంలో శాసనసభ్యునిగా పాల్గొనటం తన అదృష్టమని తెలిపారు. శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయునిగా నిలిచిపోయే నాయకుడు శ్రీ నందమూరి తారకరామారావు గారని తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో 260మంది రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు, పార్లమెంట్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే బి.ఎన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కరోనా వంటి పరిస్థితుల్లో శుభ్రత ఎంత ముఖ్యమో మనందరికీ తెలిసిందన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం నెరవేరుతుంది అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే. బి ఎన్ విజయకుమార్ ప్రారంభించారు. అధికారులు ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కౌన్సిలర్లచే ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు, టిడిపి నాయకులు మన్నం ప్రసాదు కాట్రగడ్డ రమణయ్య, యద్దనపల్లి బ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, రావిపాటి శ్రీనివాసరావు, నాగరాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

## శివం శరణాలయంలో ఘనంగా నాగ సత్యలత జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు సతీమణి నాగ సత్యలత జన్మదిన వేడుకలు శనివారం స్థానిక అన్నవరప్పాడు లోని శివం ఫౌండేషన్‌లో ఘనంగా నిర్వహించారు. గుండ్లకమ్మ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆమె కేక్ కట్ చేయగా అనంతరం ఆమెకి పలువురు శుభాకాంక్షలు అందజేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆమె శివం పౌండేషన్ ఆవరణ లోని నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు ఆశ్రమానికి విచ్చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సైతం స్వర్గీయ నందమూరి రామారావుకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అనాధలకు నాగ సత్యలత చేతుల మీదుగా వస్త్రాల పంపిణీ జరిగింది. అదేవిధంగా నిరుపేద యువకుడు రమేష్ జీవన ఆధారానికి రూపాయలు రూ.45వేలు ఆర్థిక సహాయా నికి సంబంధించిన చెక్కును ఆమె అందజేశారు. సేవాసమితి అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ తమ సంఘం ద్వారా సమాజంలోని నిరుపేదలకు సహాయం చేయటానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో గుండ్లకమ్మ సాహిత్య సేవ సమితి అధ్యక్షులు మండవ సుబ్బారావు, దుగ్గినేని వెంకట్రావు, కాట్రగడ్డ రఘుపతి, ఒంగోలు నగర అభివృద్ధి సమితి అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి శ్రీహరి, మండవ లావణ్య, జి శ్రీనివాసరావు, కార్పొరేటర్ చింతపల్లి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 20న గొర్రెల మార్కెట్ యార్డు ప్రారంభం

### – ప్రారంభించనున్న ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లాలో గొర్రెల పెంపకం దారులు ఎదురుచూస్తున్న కనిగిరి సమీపం లోని పొగాకు బోర్డు కార్యాలయం ఎదురుగా గతంలో నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డును ఈనెల 20వతేదీ సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభిస్తారని ప్రకాశంజిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం (షీప్ సొసైటీ) అధ్యక్షుడు తోడేటిగోపి తెలిపారు. ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్రపశుసంవర్ధక సంచాలకులు టి.దామోదర నాయుడు, రాష్ట్ర షీప్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యన్.రజనీకుమారి,పశుసంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ కే.బేబీరాణి పలువురు రాష్ట్ర నాయకులు హాజరవుతారని కావున జిల్లాలోని గొర్రెల పెంపకందారుల సహకార సంఘ అధ్యక్షులు, సభ్యులు నియోజకవర్గ పరిధిలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొని గొర్రెల మార్కెట్ యార్డు ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తోడేటి గోపి తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల పాత్ర చాలా కీలకమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు ప్రతీ సంవత్సరం నిర్వహించే 15 రోజుల పాటు పునశ్చరణ తరగతులను (మొబిలైజేషన్) శనివారం పోలీసు కవాతు మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబిలైజేషన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పునశ్చరణ తరగతులను జనవరి 18 నుండి ఫిబ్రవరి 4 వరకు నిర్వహిస్తున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు ఎంతో బలమైనశక్తిగా పోలీసుశాఖకు ఉపయోగపడుతున్నారన్నారు. ఆత్యాధునిక ఆయుధాల నిర్వహణ, ఉపయోగంతో పాటు ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వివిఐపి, ఎస్కార్ట్, పిఎస్‌వో, బాంబు స్క్వాడ్, బందోబస్త్ విధులు, మస్కట్రీ శిక్షణను అందించనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామి రెడ్డి, డీపీఓ సిబ్బంది, ఆర్మ్ డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# కందుకూరును చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం:ఎమ్మెల్యే



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , మాజీ శాసనసభ్యులు దివి శివరాం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజం అందిస్తున్న సేవా అని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించింది అన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, బాలాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌లో క్యాన్సర్ రోగికి క్లిష్టమైన సర్జరీ విజయవంతం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కేన్సర్ రోగికి క్లిష్టమైన సర్జరీని వైద్యులు విజయవంతంగా నిర్వహించినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. ఏడుకొండలరావు వెల్లడించారు. శనివారం జీజీహెచ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో సర్జరీకి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. కొత్తపట్నం మండలం ఈతముక్కలకు చెందిన సిహెచ్ రమణ(50) అనే మహిళ పసికర్లు వ్యాధిలో జిజిహెచ్‌లో చేరిందన్నారు. ఆకలి మందగించటం, కడుపు ఉబ్బరం, కడుపులో నొప్పి వంటి లక్షణాలు ఉండటంతో ఈమెకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించగా కేన్సర్‌గా తేలిందన్నారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 10 నెలల క్రితం కేన్సర్ విభాగాన్ని ప్రారంభించామన్నారు. సుమారు 1200 మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రతి వారం గురు, శనివారాలలో ఓపి చూస్తున్నామన్నారు. కేన్సర్ రోగులకు రేడియేషన్ థెరపీ అందుబాటులో లేకపోవటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేసే విధంగా త్వరలో ఎంఒయు(మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్) చేయనున్నామన్నారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కిషన్ మాట్లాడుతూ కేన్సర్ సోకిన మహిళ సర్జరీని తట్టుకునే విధంగా మూడు వారాల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచామన్నారు. అవసరమైన మందులు వాడటం, లంగ్స్ ఎక్సర్‌సైజ్ వంటివి చేయించామన్నారు. కేన్సర్ రక్తనాళాలకు సోకటంతో అవి ఎక్కడా దెబ్బతినకుండా విపుల్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేశామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో ఈ సర్జరీ 8-10 లక్షల ఖర్చు అవుతుందని, రోగికి పూర్తిగా ఉచితంగా చేశామన్నారు. గత 10 నెలల కాలంలో 1200 మంది ప్రజలకు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయటంతో పాటు సుమారు 4-5 సర్జరీలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. సర్జరీ జరిగిన వారం రోజులలో రోగిని డిశ్చార్జ్ చేయగలిగామన్నారు. రానున్న కాలంలో కేన్సర్ విభాగం ద్వారా మరిన్ని సర్జరీలు చేస్తామని, జిల్లా ప్రజలు వీటిని వినియో గించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ మాధవీలత, అనస్థీషియా వైద్యులు డాక్టర్ త్రినాధ్ పాల్గొన్నారు.

# చీమకుర్తిలో 'ఎన్టీఆర్'కు ఘన నివాళులు

## పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన ఎన్టీఆర్..

## ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్.



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన స్వర్గీయ ఎన్టీఆర్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పేర్కొన్నారు. చీమకుర్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కు మరణం లేదని ప్రజల హృదయాల్లో చిరకాలం సజీవంగా ఉన్నారని తెలిపారు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయి అన్నారు. ఎన్టీఆర్ అమలు చేసిన పథకాలు మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు మన్నం ప్రసాద్,టీ.రమేష్ (ఎన్నారై ), కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి బ్రహ్మం, గంగాధర్, ఎనికపాటి లక్ష్మీ నరసయ్య, అత్యాల ఏసోబు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## – జిల్లా వైద్యాధికారి డా టి. వెంకటేశ్వర్లు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలో శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు అమ్మనబ్రోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, అంగనవాడి కేంద్రము నిర్వహిస్తున్న వ్యాధి నిరోధిక టీకాల కార్యక్రమాలను సందర్శించి టీకాలు పొందుతున్న శిశువుల తల్లులకు తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగినది. వ్యాధి నిరోధిక టీకాల వివరములను ఎప్పటికి అప్పుడు యమ్.సి.పి కార్డ్ నందు నమోదు చేసి అలాగే ఆర్.సి.హెచ్ పోర్టల్ నందు విధిగా అప్లోడ్ చేయవలసినదిగా ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకూ, శిశువులకు అందించవలసిన సేవలు వయసుని బట్టి సకాలంలో అందించాలన్నారు. ఎవరు అయినను విధులపట్ల నిర్లక్షము వహించినట్లు అయితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమ్మనబ్రోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని అన్ని విభాగములను పరిశీలించి ప్రభుత్వం వారు సరఫరాచేసిన అన్ని ఉపకరణములన్ని సక్రమముగా వినియుగించి ప్రజలకు సేవచేయా ల్సిందిగా ఆదేశించారు. ప్రతి ఒక్క ఉద్యోగి తప్పక సమయపాలన పాటించి ముఖ్య ఛాయాచిత్రము ద్వారా హాజరు వేయవలనన్ని ఆదేశించారు.



# ముగిసిన రాష్ట్రస్థాయి సపక్టేక్ర పోటీలు బాలుర విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన ప్రకాశం జట్టు

## బాలికల విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన తూర్పుగోదావరి జట్టు

## విజేతలకు మెమెంటోలు అందించిన సిఐ, అనిల్, గునుపూడి, మీగడ




పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ కాలేజ్ ఆవరణలో జరుగుతున్న 28వ రాష్ట్ర స్థాయి సపక్టేక్ర పోటీలు శనివారం ముగిశాయి. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో 16 జట్లు, బాలికల విభాగంలో 16 జట్లు పాల్గొన్నాయి. బాలుర విభాగంలో మొదటి బహుమతి గెలుచుకొనేందుకు కర్నూలు, ప్రకాశం జట్టులు తలపడ్డాయి.ఈ పోటీ ఆద్యంతం ప్రేక్షకుల్లో ఉత్కంఠత రేపింది.నరాలు తెగే ఉత్కంఠ పోటీలో చివరకు ప్రకాశం జట్టు విజేతగా నిలిచింది. కర్నూలు జట్టు రెండవ స్థానంలో నిలువగా అనంత పురం, తూర్పుగోదావరి జాయింట్ జట్టు మూడవ స్థానంలో నిలిచాయి.అలాగే బాలికల విభాగంలో తూర్పుగోదావరి జట్టు మొదటి స్థానం, ప్రకాశం జట్టు రెండవ స్థానం, అనంతపురం, విజయనగరం జాయింట్ జట్టు మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేత లకు సిఐ టి వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పరికుంట్ల అనిల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, సపక్ తక్రా రాష్ట్ర సెక్రటరి జి. శ్రీనివాసులు,మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలానీ బాషలు పతాకాలు, మెమెంటోలను అందజేసి అభినందించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్యఅతిథులు, దోనర్లకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయండి



పంగులూరు, మేజర్ న్యూస్: కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లెప్రసీ డిపిఎంఓ ప్రదీప్ కుమార్ అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి నెల రెండో తేదీ వరకు జరుగుతుందని, ఈ కాలంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి వ్యాధిపై సరైన అవగాహన కలిగించాలని కోరారు. శనివారం సాయంత్రం పంగులూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి, హెూమియో వైద్యులు డాక్టర్ కృష్ణకుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత యువకుని బలవన్మరణంపై ఒంగోలు డిఎస్పీ విచారణ

## కారకులైన వారిని అరెస్టు చేయాలి: నీలం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఈ నెల 15 వ తేదీన ఉప్పుగుండూరులో ఇతర కులాల చే వేధింపులు గురి కాపాడి బలవన్మరణం చెందిన కందుల ప్రవీన్ బలవన్మరణం కేసును ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాస్‌రావు శనివారం విచారించారు. మండలంలోని ఉప్పుగుండూరులోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఆక్వా వ్యాపారి కందుల దానియేలు రెండో కుమారుడు కందుల ప్రవీణ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంటామని ఒంగోలుకు చెందిన ఇద్దరు యువతులు నమ్మించి మోసగించారు. ప్రవీణ్ హైదరాబాద్‌లో బ్యాంకు అఫ్ అమెరికాలో ఉద్యోగం చేసేవాడు.

ఈ క్రమంలో ఒంగోలు గోపాల్ నగర్‌కు చెందిన వాకా తిరుమలరావు కుమార్తె వాకా హరిణి లక్ష్మి, ఒంగోలు కమ్మ పాలెంకు చెందిన యామిని చౌదరిలు ప్రవీణ్‌తో పరిచయం పెంచుకున్నారు. తరువాత ప్రవీణ్ తండ్రి దానియేలు ను ఒంగోలు పిలిపించి వాకా తిరుమల రావు మరికొందరు బెదిరించారు. తరువాత ప్రవీణ్ తమను పెళ్లి చేసుకోమని వేధిస్తున్నాడని సైకో అని ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఒంగోలు డిఎస్పీ వెంట నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్ కూడా ఉన్నారు. ప్రవీణ్ బలవనమరనైకి కారకులిన తిరుమల రావు హరిణి లక్ష్మి, యామిని చౌదరి లను అమెరికా నుండి తెప్పించి అరెస్ట్ చేయ్యాలని మాల మహానాడు నాయుకులు దార అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్ తదితరులు డిమాండ్ చేసారు.

## జగన్ పాలనలో జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై విచారణకు కలెక్టర్ ఆదేశం

### విచారణ అధికారిగా బీసీ కార్పొరేషన్ ఈడీ ముప్పూరి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసీపీ ప్రభుత్వంలో 2019-24 మధ్య గిద్దలూరు నియోజకవర్గంలో జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల్లో చోటు చేసుకున్న అవినీతిపై విచారణకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ ముప్పూరి వెంకటేశ్వరరావును విచారణ అధికారిగా నియమించారు. బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాటికలపూడి జయరాం గిద్దలూరు నియోజకవర్గంలోని 52 గ్రామపంచాయతీల్లో జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల్లో అవినీతి చోటు చేసుకుందని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 52 పంచాయతీలలో ప్రధానంగా మూడు రకాల పనుల్లో (స్టాగర్డ్ ట్రెంచస్, కనస్ట్రక్షన్ ఆఫ్ వాటర్ అబ్సార్వషన్ ట్రెంచస్, ఫారం పాండ్స్) అవినీతి జరిగినట్టుగా జయరామ్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఉపాధి పనుల్లో జరుగుతున్న అవినీతికి కేవలం ఫీల్డ్ అసిస్టెంట్లను మాత్రమే బాధ్యుల్ని చేసి, ప్రభుత్వం మారినప్పుడల్లా ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తున్నారే కానీ, అవినీతిని తొలగించడం లేదని, డ్వామాలో అవినీతి ఆగటం లేదని జయరాం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తిలా పాపం తలా పిడికెడు అన్నట్టుగా, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల అవినీతిలో టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, ఏపీఓ, ఏపీడి, ఎంపీడీఓ, పీడీలకు వాటా ఉందని జయరామ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డ్వామా పీడీ జోసఫ్ కుమారును ఆదేశించారు. డ్వామ ప్రారంభించిన తొలినాళ్ళలో కనిగిరి ఎండిటీ పరిధిలో డబ్ల్యూడిటీ మెంబర్ (ఇంజనీర్)గా పనిచేసి, డ్వామ డబ్ల్యూడిటీ మెంబర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడైన పాటికలపూడి జయరాం సాంకేతికమైన సాక్ష్యాధారాల ఆధారంగా అవినీతిపై ఫిర్యాదు చేయడం ఆసక్తిగా మారింది.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఉన్న కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతికి నవోదయ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. శనివారం జరిగిన ఈ ప్రవేశ పరీక్షలకు పరీక్ష కేంద్రాలుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 192 మంది విద్యార్థులను, 140 మంది జూనియర్ కళాశాలకు విద్యార్థులను కేటాయించారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలకు 73 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 85 మంది హాజరు అవ్వగా ఈ కేంద్రాలకు చీఫ్ సూపర్డెంట్లుగా పెద్దిరెడ్డి కోటిరెడ్డి, మండవ ప్రభాకర్ వ్యవహరించారు. రూట్ ఆఫీసర్ కే. శివాజీ , అసిస్టెంట్ డైరెక్టర్ ఫర్ డిసేబుల్ అర్చన పరీక్ష మధ్యలో పర్యవేక్షించారు.

## అంగన్వాడి సెంటర్లకు స్థలాల పరిశీలన



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం మద్దిపాడులో అంగన్వాడీ సెంటర్ల ఏర్పాటుకు తహసిల్దార్ సృజన్ కుమార్ శనివారం ఉదయం స్థలాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన బీసీ కాలనీలో, ఉన్న అంగన్వాడీ సెంటర్లను పరిశీలించారు. వీటికి ప్రత్యామ్నాయంగా స్థలాలను కూడా పరిశీలించారు. ఇటీవల మద్దిపాడుకు జిల్లా కలెక్టర్ అన్సారియా వచ్చిన నేపథ్యంలో గ్రామస్తులు కొందరు అంగన్వాడి సెంటర్ల దుస్థితి ఆమె దృష్టికి తీసుకొని పోవడంతో కలెక్టర్ అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించాలని తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మద్దిపాడు తహసిల్దార్ అంగన్వాడి సెంటర్లు ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు.

## జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రారంభించిన 'స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర' కార్యక్రమం జిల్లా గ్రంథాలయంలో నిర్వహించారు. భాగంగా ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి సిబ్బంది, పాఠకులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి గ్రంథాలయంలో పుస్తకాలు, ర్యాకులు, గ్రంథాలయ పరిసర ప్రాంతంలో దుమ్మూ ధూళి, చెత్త లేకుండా శుభ్రపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, కె సంపూర్ణమ్మ, పి. ఇమ్మానుయేలు,యస్. అనిల్ బాబు, పాఠకులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింప చేసిన ఎన్.టి.ఆర్

### పేద వారి గుండెల్లో చెరగని జ్ఞాపకం. గొట్టిపాటి లక్ష్మి

### 73 దేశాలలో తెలుగు జాతి కీర్తిని చాటి చెప్పిన ఎన్. టి. ఆర్. మరెడ్డి

### ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మీ డాక్టర్ లలిత్ సాగర్, అగ్రి మిషన్ వైస్ చైర్మన్ మరెడ్డి శ్రీనివాసరెడ్డి. మాగుంట సోదరులు సురేష్ రెడ్డి.



ముండ్లమూరు మేజర్ న్యూస్: తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలం లోని బసవ పురం గ్రామం లో శనివారం విగ్రహం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా దర్శి నియోజకవర్గం, ముండ్లమూరు మండలం, కెల్లంపల్లి పంచాయతీ లోని బసవాపురం గ్రామం లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాగుంట సోదరులు సురేష్ రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాడాక్టర్ . లక్ష్మి మాట్లాడుతూ రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ. 35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ. 4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే అని లక్ష్మి అన్నారు. రాష్ట్ర వ్యవసాయం మిషన్ చైర్మన్ మరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 73 దేశంలో ఎన్. టి. ఆర్ తెలుగు జాతి ఖ్యాతి ని వ్యాపింప చేసాడని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ మందలపు వెంకట్రావు, ఎంపిటీసీ కట్టా యోగేశ్వరమ్మ, మాజీ ఎంపిపి మస్తాన్, మాజీ జడ్పీటీసీ నాగరాజు, తెల్లయ్య, వివిద హొదాల్లో ఉన్న నాయకులు, నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : నందమూరి తారకరామారావు అనేది పేరు కాదు ఆయన ఒక ప్రభంజనం, ఆయన ఒక సంచలనం అని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం మద్దిపాడులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 29వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని తెలిపారు. తెలుగు వాడి విశ్వరూపం వెండితెరపై ఎన్టీ రామారావు శాశ్వతంగా నిలిచారన్నారు. రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారన్నారు. పార్టీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్దేనన్నారు. అడకస్వాములు మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ దురంధరుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి సంజీవరావు, నల్లూరి రామచంద్రయ్య, మండవ గోపిచంద్, ముల్లూరి మురళి, పోతినేని రామయ్య, ఉప్పుటూరి మహేష్, నల్లూరి వెంకట్రావు, చెన్నుపాటి వంశీకృష్ణ, పాటిబండ్ల అంజయ్య, నాతాని సుదీర్, సుభాష్, రావి నరసింహారావు, దేవ బత్తిన ప్రసాద్, పాడిబండ్ల అజయ్, రెబ్బవరపు ప్రభాకర్, డేవిడ్ కడియాల రఘుబాబు, ముత్తనపల్లి రామలింగం, చుండూరి రఘురాం, షేక్ కలాం, గంగిశెట్టి నరసింహారావు, దేవరశెట్టి ఎలమంద, మద్దా ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నాదయోగి త్యాగరాజ స్వామికి స్మృత్యంజలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశం గర్వించదగ్గ ప్రముఖ వాగ్గేయకారుడు నాదయోగి త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు ప్రారంభ సందర్భంగా ఒంగోలు నగరంలో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ త్యాగరాజ స్వామి విగ్రహానికి పలువురు పుష్ప మాలలు వేసి స్మృత్యంజలి ఘటించారు. ఈ సందర్భంగా లలిత కళా అకాడమీ అధ్యక్షులు డా. సంతవేలూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ నిధి కన్నా రాముని సన్నిధి మిన్నయని భావించిన త్యాగయ్య సంగీతంలోని రాగ తాళాలను భగవన్నామస్మరణకే వినియోగించి నాదయోగిగా ప్రసిద్ధి చెందారని, ప్రత్యేకించి తన కీర్తనల ద్వారా తెలుగు భాషకు ఆనాడే వెలుగునిచ్చిన కారణజన్ముడు త్యాగయ్య అని ఆయన కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి పితామహుడిగా పేరుగాంచిన త్యాగరాజు కృతులకు భారతదేశమంతటా అత్యంత ఆదరణ ఉందని నేటితరం వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు పొన్నూరు వేంకట శ్రినివాసులు, మిడసల మల్లికార్జున రావు, అంగలకుర్తి ప్రసాద్, మెడబలిమి సాంబశివరావు, మద్దులూరి శ్రీనివాసులు, జంధ్యం రాధారమణ, సింగంశెట్టి శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పతకమూరి సాంబయ్య నాదస్వర బృందంచే ఆలపించిన త్యాగరాజ స్వామి కీర్తనలు ఎంతగానో అలరించాయి.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వర్ధంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం మండల కేంద్రం కొత్తపట్నం బస్టాండ్లో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హాజరైన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అల్పాహారాన్ని అందించారు. కే.పల్లెపాలెం అల్లూరు ఈతముక్కల మడనూరులలో ఎన్టీఆర్ విగ్రహాలు కు కూడా పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ద్వార గోపుల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గేనం సుబ్బారావు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ జంపాల రామచంద్రరావు, సింగిరి శ్రీను, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



# యుగ పురుషుడు ఎన్‌టిఆర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్‌టిఆర్ యుగపురుషుడు అని తొమ్మిది నెలలలోనే అధికారం చేపట్టి రాష్ట్ర దిశ, దశను మార్చిన మహనీయులు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరులోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి డాక్టర్ లక్ష్మి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, సుంకర రాఘవ రెడ్డి, మట్టా సుబ్బారెడ్డి నీటి సంఘము డిసి అధ్యక్షులు కంచుమాటి శ్రీను, సందడి సుబ్బారావు, సర్పంచ్ లు కూరపాటి నారాయణ స్వామి, గజ్జెల సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు దేవినేని కోటేశ్వరరావు, వైస్ యంపిపి వేముల జానకి రామయ్య,బిజ్జం సుబ్బారెడ్డి,నిడమానూరు శ్రీను, యేండ్లూరి పిచ్చి రెడ్డి, బ్రిది గోపాల్ రెడ్డి, చావా బ్రాహ్మయ్య, మానం నరసింహా రావు, బేత పూడి రామారావు, రాగిపిండి నాగేశ్వరరెడ్డి, ఏరాసు వెంకటేశ్వర రెడ్డి, యాతం కోటి రెడ్డి, జిల్లెలముడి చౌదరి,తాళ్ల ఇంద్ర సేన రెడ్డి, ఎన్‌వి రమణ, మాజీ జడ్.పి.టి.సిలు నాగరాజు, పౌల్, మేదరమెట్ల వీర న్నారాయణ, ముప్పాళ కోటేశ్వరరావు, మాజీ యంపిపి మస్తాన్, కందిమళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గూటికి వైసిపి సర్పంచ్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితోనే గ్రామ అభివృద్ధి సాధ్యం అని అందుకే వైసిపి వీడి టిడిపిలో చేరినట్లు బొట్ల పాలెం సర్పంచ్ గంధం ఎల్లమంద తెలిపారు. మండలంలోని బొట్లపాలెం గ్రామంలో శనివారం అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ నివాళ్ళు అర్పించారు. బొట్లపాలెం గ్రామ సర్పంచ్ గంధం ఎల్లమంద, వారి అనుచరులు గంధం పెద్ద ఏసు, గంధం చిన్న యేసు, గంధం సైమను, రావినూతల చిన్నా, గంధం అక్కరావు, గంధం నాగేష్, గంధం ఏబు, గంధం సుదర్శన్ బాబు, మహేష్ బాబు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బొట్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు అచ్చి రెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం: పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: క్రీడల వలన క్రీడాకారుల్లో గ్రామాల మధ్య స్నేహభావం పెంపొందుతుందని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కీర్తిశేషులు బొల్లా మల్యాద్రి చౌదరి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల్లో మానసిక ఉల్లాసం జరుగుతుందన్నారు. గ్రామీణ యువత క్రీడలతో పాటు ఇతర జాతీయ క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో లక్ష్మి నరసాపురం ఎంపిటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, పిడుగు శ్రీను, సుభాని, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులపై విస్తృత తనిఖీలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగ వరం గ్రామంలో ఎరువులు, పురుగు మందుల షాపులపై బి.ప్రసాద్ రావు ఆకస్మిక తనిఖీలు శనివారం నిర్వహించారు. డిఎపి, 8, 20:20:03:13, పిపిఎల్ శాంపిల్స్, తీసుకొని రీజ నల్ కోడింగ్ సెంటర్ అమరావతి, తాడేపల్లిగూడెం పరీక్షల నిమిత్తం పంపించినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతులు పొందిన ఎరువులు, పురుగుల మందులు అమ్మాలని సూచించారు.

## రెండు ఇళ్లల్లో చోరీ: నగలు, నగదు అపహరణ



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని చీరాల ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి రెండు ఇళ్లల్లోని నగలు నగదును దొంగలు అపహరించుకుపోయిన సంఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం హస్తినాపురంలో చోటు చేసుకుంది. హస్తినాపురం గ్రామంలో నివాసం ఉంటున్న పృథ్వి వసుంధర రాత్రి అమ్మగారింటికి వెళ్ళగా ఇంటి వెనక తలుపు తలాలు పగలగొట్టి ఇంట్లో చొరబడిన దొంగలు ఇంట్లోని సుమారు 12 సవర్ల బంగారు ఆభరణాలను ఐదువేల నగదును అపహరించుకుపోయినట్లుగా బాధితురాలు వసుంధర పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇదే వీధిలోని మరో ఇంట్లో ఆరు గ్రాముల బంగారు ఉంగరాన్ని అపరిచిపోయినట్లుగా ఇంటి యజమాని సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీంను రంగంలో దింపి నిందితుల వేలిముద్రలను సేకరించే పనిలో పడ్డారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని చీరాల వన్ టౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

## మాధవరావుకి మంత్రి స్వామి నివాళి



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని వెన్నూరు గ్రామానికి చెందిన పోతినేని మాధవరావు మృతదేహానికి శనివారం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సర్వేలపై సమీక్ష



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం సచివాలయ సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్న సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసి ముందంజలో ఉండాలని శనివారం స్థానిక కొమరోలు సచివాలయంలో సర్వేలపై సమీక్ష సందర్భ ంగా ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి ఈఓఆర్డి బ్రహ్మయ్య ద్వారా గ్రామపంచాయతీ పరిధిలో మిస్సింగ్ సిటిజన్, వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ ద్వారా నిర్వహిస్తున్న స్కూల్ టాయిలెట్ ఇన్స్పెక్షన్ సంబంధించిన సర్వేల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, సిబ్బంది సర్వేలను పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడు సర్వేను ముగించి పై అధికారులకు సమాచారం అందించాలని, ఒకవేళ సాంకేతిక కారణాలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష ఏర్పాటు చేసుకొని కార్యాలయ సమయపాలన, సంక్షేమ పథకాల అమలు, సర్వేలు పలు అంశాలపై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఇ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు జనార్దన్, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించిన వాకర్స్ అసోసియేషన్



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా హైస్కూల్ గ్రౌండ్ నందు, వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా వారు ప్రవేశ పెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం, తండ్రి ఆస్తిలో ఆడ పిల్లకు సమాన హక్కు, మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడం, సంపూర్ణ మద్య పాన నిషేధం, రూ.50లకే హార్స్ పవర్ కరెంటు, అనేక పథకాలు గురించి స్మరించుకుని, మధ్యాహ్నం గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు, వెంట వచ్చే వారికి, రోగులకు అన్నదానం పూర మస్తానరావు ట్రస్ట్ చేశాము. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, రమేష్, మురళీకృష్ణ, వీరాంజనేయులు, తిరుపతిరావు, పూర్ణా, రవి, రామబ్రహ్మం,రాముడు, దరియ సాహెబ్, నాగేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరావు, సుబ్బారావు, సుబ్బారావు, చెంగలరాయుడు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని నటరాజ్ సెంటర్లోని కూడలిలో తెలుగు జాతి కీర్తి కిరీటం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం



దొనకొండ, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొనకొండ మండలంలోని అన్నీ గ్రామ పంచాయ తీలలో పంచాయతీ కార్యదర్శులు విధుల వెంట ఉన్న చెత్త కుప్పలుతొ లగించి బ్లీచింగ్ సున్నం చాలించారు. గ్రామ ప్రజలచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దొనకొండ లోని నాలుగు రోడ్ల కూడలి నందు ఎంపీడీఓ శ్రీదేవి గ్రామ ప్రజలతో మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి దావూదు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో దేవయ్య, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉలవపాడు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించారు. వర్ధంతి సందర్భంగా అల్పాహార విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణం ప్రతిఒక్కరి బాధ్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజలు గ్రామాలను తమఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వచ్ఛఆంధ్రప్రదేశ్ నిర్మాణంకోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని ఎంపిడిఒ యం.రంగసుబ్బరాయుడు, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం పలువురు అన్నారు. శనివారం స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయం పరిసరాలు అదేవిధంగా పట్టణంలో పలు వీధులల్లో బిజెపి అధ్యక్షుడు వెంకటసత్యం, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రం చేశారు. అనంతరం ప్రజలకు శుభ్రత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి స్వచ్ఛఆంధ్ర సాధనకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన ఆటోలు స్టేషన్‌కు తరలింపు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలో వ్యవసాయ కూలీలను అప్పి ఆటోలో వెనుక వైపు సీట్లు తీసివేసి సుమారు 20 నుంచి 25 మంది వరకు ఇటువైపు అటువైపు ఖాళీ లేకుండా వెళ్తున్న వాహనాలను పెద్ద దోర్నాల ఎస్ఐ వి.మహేష్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లను పరిమితికి మించి జనాలను ఎక్కించుకుంటే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని తీవ్రంగా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఆటో వాళ్లకుఅవగాహన కల్పించినప్పటికీ ఆటో డ్రైవర్లు ఈ విధంగా చేయటం సరైన పద్ధతి కాదని తీవ్రస్థాయిలో మందలించారు, ఆటోలో 5మందికి మించి ఎక్కరాదని నిబంధనలు ఉన్న వాటిని ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్, పెద్ద దోర్నాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఎంపీడీఓ యస్.విజయ అధ్యక్షతన శనివారం జరిగింది. ఎంపీడీఓ కార్యా లయం నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లా డుతూ గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్ది పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కె.వీరయ్య మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. జీవితంలో పరిశుభ్రతను ఒక అలవాటుగా ప్రతి ఒక్కరు మార్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఈఓఆర్డీ, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి నిర్మాణానికి కేంద్ర సహాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: గృహ నిర్మాణ శాఖ ద్వారా ఏర్పాటైన కొత్త లే అవుట్ లలో అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణ శాఖ, అనుబంధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన లే అవుట్ లలో 40% గృహ నిర్మాణాలు జరిగితే రహదారులు నిర్మిస్తామని కలెక్టర్ చెప్పారు. సదరు లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే గృహ నిర్మాణాలు మరింత వేగం పుంజుకుంటాయన్నారు. ప్రాథమిక సమస్యలన్నీ పరిష్కరించడానికి యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 287 లే అవుట్ లు ఉండగా పి ఎం ఏ వై కింద పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని లే అవుట్ లను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇప్పటికే గృహాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. 287 లే అవుట్ లలో అత్యవసరంగా 195 సిసి రోడ్లు నిర్మించాలని గుర్తించినట్లు చెప్పారు. అలాగే 185 సిసి డ్రైన్లు నిర్మించాలన్నారు. 95 లే అవుట్ లకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారుల నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 100 రోజుల అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష గృహాల గృహప్రవేశాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలు ఫిబ్రవరి 12వ తేదీ నాటికి చేరుకోవాలని ఆదేశించారు.

# భూముల రీసర్వేపై అవగాహన



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు గ్రామంలోని భూములు రీ సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 40 రోజులు పాటు గ్రామంలోని భూములపై రీ సర్వే నిర్వహించబడుతుందన్నారు. రీ సర్వే నిర్వహించే ముందుగానే ఆ సర్వే నంబర్ లోని రైతులకు తెలియపరుస్తామన్నారు. రైతులందరూ అందుబాటులో ఉండి భూములపై ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. రీ సర్వే నిర్వహించే సర్వే నంబర్లలోని రైతులు వారి హక్కు పత్రాలను అధికారులకు సమర్పించాలన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు సన్నెబోయిన మాలకొండయ్య మాట్లాడుతూ రైతులు అపోహలు నమ్మి వివాదాలు పెట్టుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన తెలిపారు. అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములను అర్హత కలిగిన వారికి ఆన్లైన్‌కు అవకాశం కల్పించి పంట రుణాలకు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నె బోయిన మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షుడు పూడి రోసిరెడ్డి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ : ఎంపీటీసీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో జరిగిన అవగాహనా ర్యాలీలో పాల్గొని గ్రామంలోని వీధులను మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియ జేసి, ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను మరియు ప్లాస్టిక్ వస్తువుల నిషేధం యొక్క ఆవశ్యకతను వివరించిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. గ్రామంలో స్వచ్ఛత ర్యాలి అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే జారీచేయబడిన విధంగా గ్రామస్తులు మరియు సచివాలయం సిబ్బంది చేత స్వచ్ఛత దివస్ యొక్క ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల కోరిక మేరకు సెక్రటరీ పి వేంకటేశ్వర రావు మరియు గ్రామ పెద్దలతో కలిసి గ్రామానికి బయట ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ను కూడా సందర్శించి, డంపింగ్ యార్డు నిర్వహణకు సరైన పద్ధతిలో తీసుకోవలసిన చర్యలపై తగు సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో గ్రామ టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ పథకంపై అవగాహన సమావేశం డిఎల్ డివో



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని అధికారులను డి ఎల్ డి ఓ చెరుకూరి విజయలక్ష్మి ఆదేశించారు. పిట్టల వారి పాలెం మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ అవగాహన కార్యక్రమంలో డి ఎల్ డి ఓ మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు. మండలంలోని గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. నిరక్షరాస్యులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలని తరగతుల నిర్వహణకు పాఠశాలల్లో, ప్రభుత్వ, కమ్యూనిటీ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అనుకూలమైన ప్రాంతాలను, డిజిటల్ కంటెంట్‌తో బోధించేందుకు కంప్యూటర్ టీవీలున్న గదులను గుర్తించాలన్నారు. మూడేళ్ల పాటు జరిగే కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, మనోరంజని, ఈ ఓ పి ఆర్ డి ఎలీషా బాబు, ఏపిఎం సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## బస్సులో మంటలు ప్రయాణీకులు సురక్షితం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు 16వ నెంబర్ జాతీయ రహదారి మన్నేటికోట అడ్డ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగిన సంఘటన శనివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. తిరుపతి నుండి తిరువూరు వెళ్తున్న బస్సు అడ్డ రోడ్డు వద్ద మంటలు రావడం గమనించిన డ్రైవర్ అప్రమత్తం అవడంతో బస్సులో ఉన్న 19 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

## డాక్టరేట్ వెంగయ్యకు సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యకు అనంతపురం శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం లాకళాశాల నందు పిహెచ్‌డి డాక్టరేట్ పొందినందుకు శనివారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీకి చెందిన పలువురు నాయకులు, అభిమానులు డాక్టర్ వెంగయ్యను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని సమాజానికి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని రాజకీయ ఉన్నతపదవులు పొందాలని కోరుకుంటూ డాక్టర్ వెంగయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమడసాని చినకేశవరెడ్డి,సయ్యద్ దౌలత్ బాషా, యన్.యయ్యాద్రి, డి.మోహనరెడ్డి, పి.నారాయణరావు, చందలూరి బాలకాశయ్య, చావా సుబ్బయ్య, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 29వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లు కృష్ణారావు పాల్గొన్నారు.

## అమిత్‌షాను విమర్శించడం సరికాదు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్ర హెూం మంత్రి అమిత షాను కాంగ్రెస్ అధ్యక్షులు షర్మిల విమర్శించడం కరెక్ట్ కాదు, ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు,బీజేపీ నాయకులను విమర్శించే అర్హత మీకు లేదు, మీ జాతీయ నాయకత్వానికి లేదు, స్థాయి నీ మరచి విమర్శించడం మాను కావాలని షర్మిలని కోరుతున్నాను. అంతే కాకుండా ఈ రాష్ట్రానికి రెండు లక్షల కోట్ల అభివృద్ధి నిధులను మంజూరు చేసిన భారతీయ జనతా పార్టీ ది ఘనత,విశాఖ ఉక్కు అభివృద్ధికి 1,140 కోట్లు కేటాయించి ఈ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి భారతీయ జనతా పార్టీ నిరూపించింది,కర్ణాటక లో మీ సూపర్ సిక్సస్ ఫెయిల్యూర్,తెలంగాణ కూడా సూపర్ సిక్స్ అమలు చేయలేక పోయారు,మీరు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమిని చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారు,విమర్శలు మాని భేషరతుగా మీ వ్యాఖ్యలను విరమించుకోవాలని ,అభివృద్ధిని అడ్డుకుంటే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మీ పార్టీ నాయకులను మిమ్మల్ని తరిమికొట్టే రోజులు వస్తాయి.గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులుగా డిమాండ్ చేస్తున్నాను.

## పరిసరాలు పరిశుభ్రతలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మనం ఆరోగ్యం ఉండాలంటే పరిసర పరిశుభ్రత తప్పనిసరిగా ప్రతి ఒక్కరి అవగాహన తప్పనిసరి అని వావిలేటిపాడు గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పేర్కొన్నారు. శనివారం మూడవ శనివారం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రతపై గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామంలో ఇంటి పక్కన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మనం నేర్చుకునే అంశాలను పక్కన వాళ్ళు కూడా అవగాహన కల్పించి వాళ్ల చేత కూడా ఈ శుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. మురుగునీలు ఉన్నచోట బీజింగ్ పౌడర్ చల్లుకునే విధంగా ప్రజలకు తెలియపర చాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొని ఎన్టీఆర్, డాక్టర్ సింగయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తన్నీరు. శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ ఎంపీపీ వివరం గోవిందు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, నీటి సంఘాల అధ్యక్షులు మన్నం రంగనాయకమ్మ, చెరుకూరి శ్రీనివాసరావు, నల్లూరి కృష్ణారావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రావులపల్లి. వెంకట సురేష్ బాబు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ టిఎన్‌టియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శి పావులూరి నారాయణ స్వామి చౌదరి, సిండికేట్ రైతు సొసైటీ మాజీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని మహనీయుడు ఎన్టీఆర్: దామచర్ల సత్య





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయిలో తెలియపరిచిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ, వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని కందుకూర్ రోడ్డు సెంటర్లో నందమూరి తారక రామారావు, మాజీ మంత్రివర్యులు స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తారక రామారావు అనేది పేరు కాదని, అది ఒక ప్రభంజనం అని, ఆయనకు ప్రజల మనసులో ఏనాటికి మరణం లేదని సత్య తెలిపారు. ఆయన అడుగుజాడల్లోనే కొనసాగుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం,ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. పేదవాడు కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించిన ఘనుడు ఎన్టీఆర్ అని ఆయన గుర్తు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శిచీమకుర్తి కృష్ణ చైతన్య,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుకోనపురెడ్డి సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ లీగల్సేల్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు నాయుడు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సన్నెబోయిన మాలకొండయ్య, మించల బ్రహ్మయ్య, బింగినపల్లి నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, పెద్దన్నపాలెం నాయకులు బక్క రమణారెడ్డి, నరాల సుధాకర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కామేపల్లిలో నడిబొడ్డులో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్, స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు రాష్ట్ర మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కిలో రెండు రూపాయలు బియ్యం ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ సాధ్యమన్నారు పేదరికం కోసం తెలుగుదేశం ప్రభుత్వం స్థాపించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ అని మరోసారి గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం పేదల ప్రభుత్వమని మరోసారి గుర్తు చేశారు. ఈ వేడుకల్లో ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి మరోసారి గుర్తు చేశారు. ఈ వేడుకల్లో కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, పి.పెదబాబు, కామాక్షయ్య, డి.సుబ్బారెడ్డి కోనూరు సుబ్బారావు, సురేష్ నరాల సోమయ్య, పాతూరి కోటేశ్వరరావు, బత్తిన పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్: ఎమ్మెల్యే మాలకొండయ్య



వేటపాలెం, మేజర్‌న్యూస్: యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా డోగుపర్తి బాలకృష్ణ, పల్లపోలు శ్రీనివాసరావు, జాగ్రత్తని పోతురాజు, నాగు ఆధ్వర్యంలో వేటపాలెం నందు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివిస్ కార్యక్రమం భాగంగా వేటపాలెం పంచాయితీ నందు పారిశుద్ధ్య కార్మికులకు 200 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు, ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా ఆయన వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: యువత తమలోని నైపుణ్యాలను వెలికి తీసి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్‌ఆర్ కో ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యువతీ యువకులు కృషి పట్టుదలతో భవిష్యత్తుకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందడుగు వేయాలన్నారు. రేపటి భవిష్యత్తుకు మేధస్సు పెట్టుబడని వివరించారు. ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడమే తల్లిదండ్రులకు మీరిచ్చే బహుమతి అన్నారు. నియోజక వర్గంలోని యువత యువకుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తన వంతు బాధ్యతగా జాబ్ ఫెయిర్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉన్నత ఆశయంతో ప్రతి ఒక్కరి భవిష్యత్తును తీర్చిదిద్దేలా ఆర్భాటం లేకుండా క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాన్ని పంపించి వారి వివరాలను నమోదు చేసి అవకాశాలకు అనుగుణంగా వారి విద్యార్హతను బట్టి ఈ జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులకు మెరుగైన నైపుణ్యాలను శిక్షణ ఇచ్చేందుకు కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేసిన చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి వారి ఉన్నతికి కృషి చేస్తానన్నారు. ఉచితంగా జాబ్ ఫెయిర్ 250 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ ఐటీ కంపెనీ ఫాంగ్ టెక్ ల్యాబ్ అధినేత జిల్లెల్లముడి వెంకట్, హెచ్‌ఆర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల వ్యాధులకు గురి కాకుండా ఉండవచ్చని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ గోపీనాథ్ అన్నారు.డి ఎం హెచ్ ఓ ఆదేశాలతో కర్లపాలెం మండలం లోని పాతనందయపాలెంను సందర్శించారు.ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండ కొండా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పావని,ఐసీడీస్ సూపర్వైజర్ నాగ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన జిట్టా



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు నగరం లోని గోరంట్ల చిల్లీస్ డాబా సెంటర్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు జిట్టా శ్రీనివాసరావు.

## గ్రామాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దటమే లక్ష్యం



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం కొండుబొట్ల వారి పాలెంలో నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ రాష్ట్రంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించినట్లు తెలిపారు. అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్ది దేశంలోనే అగ్రగామిగా నిలపాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అధికారులతో, పారిశుద్ధ కార్మికులతో, గ్రామ ప్రజలతో పరిశుభ్రత కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జీకే నాయుడు, వాసు, గ్రామ పెద్దలు, ఏ ఎన్ ఎం లు, శానిటేషన్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.